తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి : 02 సంచిక 334 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి బుధవారం 21-5-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# అప్పులతో ఎంతకాలమీ పాలన

## ఉచిత పథకాలకు స్వస్తి పలకాలి

హైద్రాబాద్ 20 :
ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబురించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు.
ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటు న్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి.





## సైనికుల సత్తాను తక్కువ చేసే కుట్ర

**ఆర్మీ విజయాలను కాంగ్రెస్ స్వాగతించలేకపోతోంది**

**ఇది దివాళాకోరు మనస్తత్వం: కిషన్‌రెడ్డి**



**న్యూఢిల్లీ, మే 20:** ఆపరేషన్ సిందూర్‌ను చిన్న యుద్ధం అని పేర్కొంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మన సైనికుల సత్తాను తక్కువ చేసి చూపించాలనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ ఆపరేషన్ గొప్పదనం గురించి భారత్ సహా ప్రపంచమంతా మాట్లాడుతుంటే.. కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఉలిక్కిపడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆర్మీ బలోపేతాన్ని విస్మరించారని, అధికారం కోల్పోయినా ఆర్మీ సాధిస్తోన్న విజయాలను స్వాగతించలేకపోతున్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ దివాళాకోరు మనస్తత్వానికి, మానసిక రుగ్మతకు నిదర్శమని కిషన్‌రెడ్డి ఎక్స్ వేదికగా విమర్శించారు. కాంగ్రెస్‌లో విలీనం అయ్యేందుకు బీఆర్‌ఎస్ ఒప్పందం చేసుకుందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎసఎస్ ప్రభాకర్ ఆరోపించారు. ఈ మేరకు ఇరు పార్టీల నాయకుల మధ్య రాజీ కుదిరిందని అన్నారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

## అంగన్‌వాడీలకు పూర్తి జీతం చెల్లించండి

**సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ లేఖ**

**హైదరాబాద్/నంగునూరు, మే 20:** ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను అంగన్‌వాడీలుగా గుర్తించి, పూర్తి జీతం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సీతక్క.. మినీ అంగన్‌వాడీలను అంగన్‌వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిపై 2023 డిసెంబరు 15న ప్రభుత్వం జీవో జారీ చేసిందని.. 2024 జనవరి నుంచి మార్చి వరకు వారికి అంగన్‌వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత రూ.7,800కు జీతాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. 2025 మేలో 8 జిల్లాల్లోని మినీ అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ పేగ్రేడ్ జీతాలు చెల్లించి, మిగతా జిల్లాల వారికి ఇవ్వలేదని చెప్పారు. మినీ అంగన్‌వాడీలకు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న జీతాలను పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ హరీశ్‌రావు సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని, తెలంగాణకు పూర్వ వైభవం రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు.

## న్యాయ వ్యవస్థలో తిమింగలాలు

**జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్‌కు ఎన్నాళ్లు?**

**నేర న్యాయవ్యవస్థ సామాన్యులకేనా?**

**అంతర్గత విచారణలో పారదర్శకత ఏదీ?**

**నివేదికను బయట పెట్టాలి**

**ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్**



న్యూఢిల్లీ, మే 20: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి న్యాయవ్యవస్థ మీద విరుచుకుపడ్డారు. అధికార నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు దాచారని ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ మీద ఎందుకు ఇంతవరకు పోలీస్ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. ముగ్గురు న్యాయమూర్తులతో జరిపించిన విచారణకు ఎలాంటి చట్టబద్ధతా లేదని వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి ఒక్కరూ ఈ కేసులో ఎలాంటి చర్యలూ లేకుండా మూసేస్తారని భావిస్తున్నారని చెప్పారు. సోమవారం రాత్రి ఆయన ఢిల్లీలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. “మన ముందు ఒక చేదు నిజం నిలబడింది. ఢిల్లీలోని ఒక న్యాయమూర్తి అధికార నివాసంలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మార్చిలో జరిగితే ఇంతవరకు ఎఫ్ఐఆర్ లేదు. దీన్ని కూడా కాలక్రమంలో మరచిపోవాల్సి వస్తుందని జనం అనుకుంటున్నారు. ఇతర పౌరుల విషయంలో జరిగినట్లుగా నేర న్యాయ వ్యవస్థ న్యాయమూర్తుల విషయంలో ఎందుకు పని చేయడం లేదు? ఆ డబ్బులు ఎవరివి? ఎక్కడి నుంచి వచ్చాయి? లాంటి వివరాల కోసం జనం ఎదురు చూస్తున్నారు” అన్నారు. న్యాయ వ్యవస్థ కలుషితం అయ్యిందని, వర్మ కన్నా పెద్ద తిమింగలాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. సుప్రీకోర్టు ఇప్పటివరకు సరిగానే వ్యవహరించిందని, ముగ్గురు న్యాయమూర్తుల కమిటీని వేయడం ద్వారా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా న్యాయవ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడారని చెప్పారు. జస్టిస్ గవాయ్ జస్టిస్ ఖన్నా బాటలో నడవవాలని, నివేదికను బహిర్గతం చేయాలని సూచించారు. న్యాయమూర్తుల మీద ఆరోపణలు వచ్చినపుడు అంతర్గత విచారణ జరిపే సంప్రదాయానికి జస్టిస్ వెంకటస్వామి కేసులో 1991 నాటి సుప్రీంకోర్టు తీర్పు అవకాశం ఇచ్చిందని ధన్‌ఖడ్ చెప్పారు. ఆ తీర్పును పునస్సమీక్షించాలని డిమాండ్ చేశారు. నాటి తీర్పుతో న్యాయవ్యవస్థలో జవాబుదారీతనానికి, పారదర్శకతకు పాతర వేసినట్లు అయ్యిందని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమైన ధన్‌ఖడ్ రైతులకు ఇచ్చే అన్ని రకాల సబ్సిడీలు నగదు రూపంలో బ్యాంకు ఖాతాల్లో వేయాలని అభిప్రాయపడ్డారు. ఇతర ఏ రకాలుగా ఇచ్చినా కొంత లంచాలకు పోతుందని వ్యాఖ్యానించారు.

# కేసీఆర్‌కు పిలుపు

**- జూన్ 5న విచారణకు రమ్మన్న కాళేశ్వరం కమిషన్ - హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకూ పిలుపు**

**- వ్యక్తిగతంగా, రిజిస్టర్డ్ పోస్టులో ముగ్గురికి సమన్లు**

**- కాళేశ్వరం నిర్మాణ పర్యవేక్షణపై కేసీఆర్, హరీశ్‌లకు.. - నిధుల విడుదలపై ఆర్థిక మంత్రిగా ఈటలకు..**

**హైదరాబాద్, మే 20:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా కట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారణకు రావాలని కోరింది. ఈ మేరకు ఆయనకు సమన్లు పంపింది. కమిషన్ ముందు జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. ఆయనతో పాటు బ్యారేజీల నిర్మాణ కాలంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావుకు, ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్‌కు కూడా సమన్లు జారీ చేశారు. హరీశ్‌ను జూన్ 6న, ఈటలను జూన్ 9న హాజరవ్వాలని కోరారు. మూడు పేజీల సమన్లను ముగ్గురికీ నేరుగా వ్యక్తిగతంగా పంపడమే కాకుండా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా కూడా కమిషన్ పంపింది. కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుండగా అనూహ్యంగా గడువును రెండు నెలల పాటు పొడిగిస్తూ సోమవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. 2016లో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణం ప్రారంభమైంది. 2019 మేలో పూర్తయింది. 2016 నుంచి 2018 సెప్టెంబరు 6 వరకు నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్‌రావు ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై విధాన నిర్ణయం కేసీఆర్ తీసుకున్నారు. బ్యారేజీల స్థలాల ఎంపిక, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలాల మార్పు నిర్ణయం కూడా కేసీఆర్‌దే. బ్యారేజీల స్థలాలను ఎంపిక చేసే క్రమంలో భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు కూడా చేయలేదని విచారణలో తేలింది. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) కూడా ఇదే విషయాన్ని నిర్ధారించింది. వానాకాలానికి ముందు, తర్వాత బ్యారేజీలను ఖాళీచేసి, బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయని నివేదికలు తయారు చేయాల్సి ఉండగా, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాకు కుంగేదాకా మధ్యలో ఒక్కసారి కూడా చేయలేదని గుర్తించారు. 2019 మేలో బ్యారేజీలు పూర్తికాగా మేడిగడ్డ కుంగుబాటు ఘటన జరిగే వరకు కూడా ఏ సంవత్సరం కూడా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్(ఓ అండ్ ఎం) పనులు చేయలేదని విచారణలో తేలింది. నీటి మళ్లింపు కోసం కాకుండా బ్యారేజీలను నీటి నిల్వ కోసం కట్టడమే అనర్థాలకు కారణమని కమిషన్ విచారణలో పలువురు వివరించారు. బ్యారేజీల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ చేయడానికి కారణం ఎవరని కమిషన్ అధికారులను ప్రశ్నించగా అంతా కేసీఆర్ పేరే చెప్పారు. హరీశ్‌రావు ఆదేశాలు కూడా కారణమని కొందరు ప్రస్తావించారు. 2016-18 మధ్యకాలంలో నీటిపారుదల మంత్రి హోదాలో హరీశ్‌రావు కేసీఆర్ మార్గదర్శకంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పర్యవేక్షించారు. రెండో దఫా ప్రభుత్వం వచ్చాక నీటి పారుదల శాఖ కేసీఆర్ దగ్గరే ఉంది. నిధుల విడుదల సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ ఉండటంతో ఆయనకు విచారణకు పిలిచారు. కేసీఆర్‌కు జూన్ 5న విచారణకు హాజరవుతారా? విచారణ ప్రక్రియను న్యాయస్థానంలో సవాలు చేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. కమిషన్ మంగళవారం జారీ చేసిన సమన్లు బుధవారం కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలకు అందనున్నాయి. హరీశ్, ఈటల విచారణకు హాజరవడానికే మొగ్గు చూపే అవకాశం ఉంది. కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారనేది తేలాల్సి ఉంది. ఛత్తీసగఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల



నిర్మాణంపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ముందు హాజరు కావడానికి కేసీఆర్ నిరాకరించారు. సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. తాజాగా కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కాలేనని, వీడియో ద్వారా విచారించాలని కేసీఆర్ కోరితే కమిషన్ సానుకూలంగా స్పందించే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. కాళేశ్వరం డ్యామ్ సేఫ్టీ సూపరింటెండెంట్ ఇంజనీర్ అమెరికాలో ఉండగా వర్చువల్‌గా విచారించారు. అదే అవకాశం కేసీఆర్‌కు ఇచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి.

# పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం మా గురిలోనే..

## ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ కీలక వ్యాఖ్యలు


**పాక్ జీహెచ్‌క్యూ ఎక్కడికి మార్చినా లక్ష్యాలను ఛేదిస్తాం**

**దాక్కోవడానికి చాలా లోతైన గొయ్యి తవ్వుకోవాల్సి వస్తుంది**

**దేశ సార్వభౌమాధికార పరిరక్షణే మా ప్రథమ కర్తవ్యం**

**భారత్ వద్ద పాక్‌ను ఎదుర్కొనేంత ఆయుధ సంపత్తి**

**ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ లెఫ్టినెంట్ జనరల్ డీ'కున్హా వెల్లడి**




పాకిస్థాన్‌లోని ఏ మూలనైనా, ఎంత లోతుకైనా వెళ్లి లక్ష్యాలను ఛేదించగల సత్తా, ఆయుధ సంపత్తి భారత్‌కు ఉన్నాయని ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీ) లెఫ్టినెంట్ జనరల్ సుమేర్ ఇవాన్ డీ'కున్హా తేల్చి చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్' గురించి మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఎన్ఐ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ మొత్తం తమ నిఘా పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. ఒకవేళ పాకిస్థాన్ తమ సైనిక ప్రధాన కార్యాలయాన్ని (జీహెచ్‌క్యూ) రావల్పిండి నుంచి ఖైబర్ పఖ్తున్‌ఖ్వా (కేపీకే) లాంటి ప్రాంతాలకు తరలించినా, వారు "దాక్కోవడానికి చాలా లోతైన గొయ్యి తవ్వుకోవాల్సిందే" అని ఆయన వ్యాఖ్యానించారు. భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌లోని కీలక వైమానిక స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయని లెఫ్టినెంట్ జనరల్ డీ'కున్హా గుర్తుచేశారు. ముఖ్యంగా విలువైన టార్గెట్లను నాశనం చేసేందుకు 'లోయిటరింగ్ మ్యూనిషన్స్' (లక్ష్యంపై కొంతసేపు గాల్లోనే ఉండి, తర్వాత దాడి చేసే ఆయుధాలు) వాడినట్లు తెలిపారు. "పాకిస్థాన్‌ను దాని పొడవు, వెడల్పులలో ఎక్కడైనా, ఎంత లోతుకైనా ఎదుర్కొనేందుకు సరిపడా ఆయుధాలు భారత్ దగ్గర ఉన్నాయి.

మా సరిహద్దుల నుంచి కానీ, దేశంలోపల నుంచి కానీ మొత్తం పాకిస్థాన్‌ను టార్గెట్ చేయగల సత్తా మాకుంది. జీహెచ్‌క్యూను రావల్పిండి నుంచి కేపీకేకు లేదా ఇంకెక్కడికైనా మార్చుకోవచ్చు, అవన్నీ మా దాడుల పరిధిలోనే ఉంటాయి. కాబట్టి వారు నిజంగా చాలా లోతైన చోటు చూసుకోవాలి" అని డీ'కున్హా వివరించారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో మన దేశీయ పరిజ్ఞానంతో తయారైన డ్రోన్లు, గైడెడ్ మ్యూనిషన్లు కీలక పాత్ర పోషించాయని ఆయన తెలిపారు. దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజలను కాపాడటమే సాయుధ బలగాల ప్రాథమిక కర్తవ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి వక్కాణించారు. "మన సార్వభౌమత్వాన్ని, మన ప్రజలను కాపాడటమే మా విధి. జనవాసాల్లో, మా కంటోన్మెంట్‌లలో తీవ్ర సమస్యలు సృష్టించే లక్ష్యంతో జరిగిన దాడి నుంచి మాతృభూమిని కాపాడుకోగలిగాం. ఇది చాలా ముఖ్యమైన విషయం. మా పౌరులే కాకుండా, కంటోన్మెంట్లలోని మా జవాన్లు, అధికారులు, వారి కుటుంబాలు కూడా ఈ డ్రోన్ దాడులపై ఆందోళన చెందారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడటం వల్ల సైనికులు, వారి కుటుంబాలు, చివరికి భారత ప్రజలందరూ గర్వపడ్డారు. ఇదే ఈ ఆపరేషన్ నుంచి మనం నేర్చుకోవాల్సిన ముఖ్య విషయం" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆధునిక యుద్ధ తంత్రంలో, ముఖ్యంగా డ్రోన్లు, ఇతర కొత్త టెక్నాలజీలను ఎదుర్కోవడంలో భారత్ సంసిద్ధతను 'ఆపరేషన్ సిందూర్' నిరూపించిందని డీ'కున్హా అన్నారు. వివిధ సైనిక విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయాన్ని సాధించగల భారత్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ వ్యవస్థల బలాన్ని కూడా ఈ ఆపరేషన్ స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. 'శిశుపాల సిద్ధాంతం' తరహాలో ఒక పరిమితి వరకు ఓపికపట్టి, శత్రువు రెచ్చగొట్టే చర్యలు హద్దు దాటితే నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని 'ఆపరేషన్ సిందూర్' చాటిచెప్పిందని ఆయన వివరించారు. ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైందని, దీంతో భారత్ రక్షణాత్మక వ్యూహం నుంచి ముందస్తు భద్రతా వైఖరికి మారిందని ఆయన విశ్లేషించారు.

# ఆడుదాం ఆంధ్ర' అవినీతిపై విజిలెన్స్

## రోజా ఇలాకాపై ప్రత్యేక దృష్టి

వైసీపీ ప్రభుత్వంలో అప్పటి మంత్రి ఆర్కే రోజా సారథ్యంలో జరిగిన 'ఆడుదాం.. ఆంధ్ర' క్రీడల కార్యక్రమాల్లో జరిగిన అవినీతి తీగ లాగుతున్నారు. తిరుపతి జిల్లాలో ముఖ్యంగా రోజా ప్రాతినిథ్యం వహించిన నగరి నియోజకవర్గంలో చోటుచేసుకున్న అవకతవకల చిట్టాను సేకరించే పనికి తిరుపతి ప్రాంతీయ విజిలెన్స్ అధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు. 2023-24 సంవత్సరంలో హడావుడిగా ప్రారంభించిన 'ఆడుదాం-ఆంధ్ర' కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు జగన్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధుల్లో గోల్‌మాల్ జరిగిందంటూ అనేక ప్రాంతాల నుంచీ విజిలెన్సు డీజీ భరీషకుమార్ గుప్తాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీనిపై ఆయన విచారణకు ఆదేశించారు. దీంతో విజిలెన్సు ఎస్పీ కరీముల్లా షరీఫ్ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ నుంచి అవసరమైన రికార్డులు తెప్పించి పరిశీలించారు. జిల్లాలో ఆట స్థలాలే లేని చోట్ల కూడా ఆటలు జరిగినట్లుగా పేర్కొన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా నగరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టాయనే ఆరోపణలు రావడంతో విజిలెన్సు డీఎస్పీ మల్లికార్జున రావు, సీఐ చంద్రశేఖర నాయక్, సిబ్బంది విచారణ చేస్తున్నారు. మరో మూడ్రోజులపాటు ఇది కొనసాగనుంది. జిల్లాకు 'ఆడుదాం-ఆంధ్ర' కింద నిధులు ఎంత వచ్చాయి? ఎంత ఖర్చు చేశారు? ఆటలకు సంబంధించి ఎన్ని కిట్లు కొనుగోలు చేశారు? వీటిని ఎక్కడ నుంచి తెప్పించారు? వాటి నాణ్యత ఏమిటి.. వంటి వివరాలను ఆరా తీస్తున్నారు. దీంతో పాటు క్రీడాకారులకు భోజన సదుపాయాలు, తదితర విషయాల మీద కూడా వివరాలు సేకరిస్తున్నారు

# కిలోల కొద్దీ బంగారం ఎందుకొన్నారు రెడ్డిగారు

ఏపీలో ఇప్పుడు మద్యం కుంభకోణంపై పెద్ద చర్చే నడుస్తోంది. అన్ని కేసుల కంటే కూడా ఈ కేసే ఇప్పుడు ప్రధాన కేసుగా మారిపోయింది. రాజకీయ నేతల అరెస్టులు తప్పించి%ఔ% దాదాపుగా అన్ని రకాలుగా ఈ కేసు సంచలనాలకే కేరాఫ్ అడ్రెస్‌గా మారింది. ఇలాంటి ఈ కేసు ఓ కీలక అధికారి అత్యుత్సాహం, హైరానా, ఆదుర్దా కారణంగా బయటపడిపోయిందన్న విషయం ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. ఏపీ బీవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీబీసీఎల్) ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి అతి జాగ్రత్త వల్లే ఈ కుంభకోణం బయటపడిపోయిందని తాజాగా తేలింది. వాస్తవంగా ఓ పార్టీ ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోతే%ఔ% ఆ సమయంలో తన అక్రమాలు బయటపడకుండా ఉండేలా పలు పత్రాలను మాయం చేస్తూ ఉంటుంది. ఇటీవలి కాలంలో ఈ తరహా యత్నాలు బాగానే పెరిగిపోయాయి. అయితే ఏదో గుట్టు చప్పుడు కాకుండా జరగాల్సిన కార్యక్రమాలను వాసుదేవరెడ్డి హైరానా పడిపోయి%ఔ% దాదాపుగా తన కార్యాలయాన్నే ఆయన ఊడ్చేసే యత్నం చేశారు. అప్పటికే మద్యం విక్రయాల్లో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక ఇంత జరుగుతూ ఉంటే ఊరకే కూర్చోవు కదా. ఏపీబీసీఎల్ లో కీలక పత్రాలను మాయం చేస్తున్నారంటూ వాసుదేవరెడ్డిపై కూటమి సర్కారు కేసు నమోదు చేసింది.



అప్పటికే వాసుదేవరెడ్డి పత్రాలను మాయం చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే కేసు నమోదు చేసిన పోలీసులు వాసుదేవరెడ్డి కారు, ఇల్లు, కార్యాలయం తదితరాలను సోదా చేశారు. ఈ సోదాల్లో కిలోల కొద్దీ బంగారం కొనుగోలు చేసిన రషీదులు కొన్ని బయటపడ్డాయట. అదేంటీ%ఔ% బంగారం అయితే ఏ గ్రాముల లెక్కనో, తులాల లెక్కనో కంటారు గానీ%ఔ% వీళ్లేంటీ ఏకంగా కిలోల లెక్కన కొన్నారంటూ మరింత లోతుగా దర్యాప్తు చేస్తే మద్యం కుంభకోణం జరిగిన మాట వాస్తవమే అని ఆధారాలతో సహా బయటపడిపోయింది. వాస్తవానికి వాసుదేవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ అధికారి కాదు. కేంద్ర సర్వీసు అయిన ఐఆర్టీఎస్ కు చెందిన అధికారి. వైసీపీ అధికారంలోకి రాగానే%ఔ% జగన్ ఆయనను డిప్యూటేషన్ మీద ఏపికి తీసుకువచ్చి ఏపీబీసీఎల్ ఎండీగా కీలక పోస్టింగ్ ఇచ్చారు. ఇంకేముంది పిలిచి మరీ ఇంతటి కీలక పోస్టు ఇస్తే%ఔ% జగన్ చెప్పినట్టు చేయక చస్తారా? అందులోనే తన సామాజిక వర్గానికి చెందిన నేత తనను నమ్మారంటూ మరింత జోరుగా దందాను సాగించారు. తీరా ప్రభుత్వం పడిపోయాక తన గురువును రక్షించేందుకు ఆయన పడరాని పాట్లు పడ్డారు. ఆ పాట్లతోనే ఆయన మొత్తం ముఠాలోని సభ్యులను అడ్డంగా బుక్ చేసి పారేశారు.

## సైనికుల యూనిఫామ్లో ఉగ్రవాదుల సంచారం

భారత సైనికుల దుస్తులను ధరించి పహల్గామ్ అమాయక ప్రజలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. అయితే పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కూడా అదే పంథాను ఉగ్రవాదులు అనుసరిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య తేడాను గుర్తించలేక జమ్మూకశ్మీర్లో స్థానికులు అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలో సైనికుల దుస్తులను పోలిన యూనిఫామ్లు విక్రయించకూడదని దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆంక్షలు విధించారు.



## యూట్యూబర్ జ్యోతిపై ఎన్ఐఏ ప్రశ్నల వర్షం!



పాక్కు రహస్య సమాచారం చేరవేసిన కేసులో అరెస్టైన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను NIA, IB అధికారులు విచారిస్తున్నారు. పాక్ హైకమిషన్ అఫీషియల్ డానిష్తో సంబంధాలపై ఆమె బుకాయించినట్లు తెలుస్తోంది. పాక్, చైనా, బంగ్లా, దుబాయ్ పర్యటనలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. భారత్లో అధిక ఫాలోవర్లున్న ఇన్ఫ్లుయెన్సర్లను ISI రిక్రూట్ చేసుకుని సమాచార సేకరణతో పాటు పాక్కు పాజిటివ్ ప్రచారం చేయిస్తున్నట్లు తెలిసింది.

## వర్ఫ్ ప్రాపర్టీ ఎల్లప్పటికీ వక్తే: కపిల్ సిబల్



వర్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. కపిల్ సిబల్ పిటిషనర్స్ తరఫున వాదిస్తూ 'వక్స్ అల్లాకు ఎండోమెంట్ లాంటిది. దాని ఆస్తులపై ఎప్పటికీ బోర్డుకే అధికారం ఉంటుంది. ఒకవేళ వాటిని స్మారక చిహ్నాలుగా మారిస్తే ప్రజలు ప్రార్థనలు చేయలేరు' అని అన్నారు. దీనికి 'కజురహో టెంపుల్ను స్మారక చిహ్నంగా మార్చినా పూజలు కొనసాగుతున్నాయి కదా?' అని %జజీ×% గవాయ్ ప్రశ్నించారు.


## పెద్ద మొత్తంలో అద్దె బకాయి లేదు.. .

**బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య**

**కార్యాలయ అద్దె ఇప్పటికే రూ. 2.20 లక్షలు చెల్లించాం**

**మిగతా డబ్బులు ఇచ్చేస్తాం**

**అనవసరంగా తప్పు చెప్పొద్దని.. గృహ యజమానికి బాబయ్య హితవు**




షాద్ నగర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయం అద్దె వివాదంపై ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య స్పందించి మీడియాకు వివరణ ఇచ్చారు. కార్యాలయ భవన యజమాని రామాంజనేయులు ఆరోపించిన విధంగా ఆ విషయం సరికాదని స్పష్టం చేశారు. 2024 డిసెంబర్ నాటికి కార్యాలయాన్ని తాము ఇతరులకు ఇవ్వమని చెప్పామని పేర్కొన్నారు. అద్దెకు తీసుకున్న కార్యాలయ భవనం నెలకు 11వేల రూపాయల అద్దె చొప్పున యువ నాయకుడు మఠం రిషికేష్ మాట్లాడారని, ఆ తర్వాత లక్షా ఇరవై వేల రూపాయలు తాను ఇచ్చానని అదేవిధంగా విష్ణువర్ధన్ రెడ్డి ఒక లక్ష రూపాయలు ఇచ్చారని మొత్తం రెండు లక్షల ఇరవై వేల రూపాయలు ఇంటి యజమానికి ముట్టాయని తాము అద్దెకు తీసుకున్న రోజు నుండి ఈరోజు వరకు నెలకు 11 వేల రూపాయలు చొప్పున లెక్క కడితే మరో పాతిక వేల వరకు బకాయి ఉందని వాటిని చెల్లిస్తామని బాబయ్య స్పష్టం చేశారు. నెలకు పాతికవేల రూపాయల అద్దె చొప్పున మాట్లాడలేదని అది తప్పని పేర్కొన్నారు. అనవసరంగా అదే విషయంలో తప్పులు చెప్పవద్దని బాబయ్య హితవు పలికారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్**

**కుట్టు శిక్షణలో సర్టిఫికెట్లు జారి**



మహిళలు ఆర్థికంగా ముందడుగు వేయాలని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 30 మంది మహిళలకు ఫెమిన మహిళ సేవా మండలి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు ధ్రువపత్రాలను జారీ చేశారు. ఉచితంగా కుట్టు శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందనీ ఫెమినా నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం తెలిపారు. ఈ కార్యక్రమానికి బాబర్ అలీ ఖాన్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మహమ్మద్ ఇబ్రహీం విచ్చేసి అందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. దాంతోపాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనారిటీల కోసం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు మరియు చదువుకు ఇస్తున్న ఇంపార్టెన్స్ గూర్చి బాబర్ అలీ ఖాన్ క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో చదువుకు ప్రాధాన్యత నివ్వాలి మన హక్కును మనము తీసుకోవాలీ అంటే ప్రతి ఒక మనిషి చదివి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నబిలా అమ్రిన్ మానస అరుణ చంద్రకళ మరియు అధ్యక్షురాలు ఆలియా సుల్తానా పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కి బంజారా జాతి పరువు తీశావ్

**గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీగా కొనసాగే అర్హత శరత్ నాయక్ ఐఏఎస్ కు లేదు**

**తక్షణమే రాజీనామా చేయాలి, బంజారా జాతికి క్షమాపణ చెప్పాలి**

**మూడవత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితిడిమాండ్**



అచ్చంపేట బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కి బంజారా జాతి పరువు తీసిన ఐఏఎస్ అధికారి శరత్ నాయక్ గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ వెంటనే తన ఉద్యోగానికి రాజీనామా చేసి గిరిజన జాతికి శోభన చెప్పాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. ఐఏఎస్ గా అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తి, ప్రజాస్వామ్యంలో ప్రజల సొమ్ముతో జీతం తీసుకునే వ్యక్తి, ఒక రాజకీయ నాయకుడికి వంగి కాళ్ల మొక్కడం అనేది గిరిజన జాతి, అదేవిధంగా అధికార యంత్రాంగం ఆత్మగౌరవాన్ని తుంగలో తొక్కడమేనని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడావత్ రాంబల్ నాయక్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ. .మన భారత రాజ్యాంగానికి అవమానం జరిగిందని బంజారా జాతిలో ఐఏఎస్ వ్యవస్థ యొక్క మేధో ప్రాతినిధ్యానికి మచ్చగా ప్రపంచానికి చాటే విధంగా కాళ్లు మొక్కిన సంఘటన మారిందని విమర్శించారు. ఇలాంటి చర్యలు చూసిన యువత కూడా 'ఒక ఐఏఎస్ అధికారిగా ఎదిగిన వారు కూడా ఇలా వ్యవహరిస్తే, సాధారణ పౌరుడి గౌరవం ఏం కావాలి అని ప్రశ్నించారు.? ఇది కేవలం వ్యక్తిగత తప్పు కాదు ఇది జాతి పరువు తీసే చర్య అని అభివర్ణించారు. మానవతా విలువలు, రాజ్యాంగబద్ధత ప్రాతిపదికగా తిరిగి చైతన్యం తీసుకురావాలనీ బంజారా జాతిలో ఐఏఎస్ అండ్ ఐపీఎస్ ఆఫీసర్లుగా ఎదిగిన ప్రతి ఒక్కరిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు కాలంలో మన జాతి బిడ్డలు ఐఏఎస్, ఐపిఎల్ లు కావాలని కోరుకుంటారు కానీ ఎంత పెద్ద అధికారి అయినా రాజకీయ నాయకుడి కాళ్లు మొక్కాలి అనే సూత్రాన్ని మీలాంటి దిగజారుడుతనాన్ని చూసి జాతి మొత్తం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందనీ మీలాంటి వాళ్ళు ఉండడం వల్లనే ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి చేటు అని తక్షణమే పదవికి, ఐఏఎస్ హోదాకు రాజీనామా చేయాలని, నీలాంటి సిగ్గుమాలిన వ్యక్తులు ఇలాంటి పనికిమాలిన రాజకీయ నాయకుల కాళ్ళ దగ్గర తోతులుగా ఉండడం వల్లనే మన జాతికి గౌరవం లేకుండా పోతుందనీ తక్షణమే గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి పోస్ట్ కు తక్షణమే రాజీనామా చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నదనీ వివరించారు.

# షాద్ నగర్ బిజెపి కార్యాలయ అద్దె గోవిందా..!

**40 నెలలు గడుస్తున్నా బీజేపీ పార్టీ కార్యాలయ అద్దె చెల్లించని వైనం**

**ఇంటి యజమాని ఆక్రందన**

**40 నెలల నుండి అద్దె చెల్లించడం లేదనీ ఆవేదన**

**బిజెపి పెద్ద నాయకులారా స్పందించండి అంటూ గగ్గోలు**



షాద్‌నగర్‌లోని బీజేపీ పార్టీ అసెంబ్లీ కార్యాలయానికి గత మూడు సంవత్సరాలు గా అద్దె బాకీ ఉందని, ఇంటి యజమాని పదే పదే చేసిన అభ్యర్థనలను విస్మరిస్తున్నారని భవన యజమానులు సరిత, రామానుజనేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి నిర్వాకంపై ఏకంగా బాధితుడు వీడియో విడుదల చేశారు. 2022 నుండి 2025 వరకు దాదాపు 40 నెలలుగా బాకీగా ఉన్న అద్దె మొత్తం రూ. 10 లక్షలకు చేరిందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు పాలమూరు బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి రూ.1లక్ష, అందె బాబయ్య రూ. 50.000వేలు మాత్రమే చెల్లించారని, మిగతా రూ. 8.5 లక్షలు రావాల్సి ఉందని చెప్పారు.ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారనీ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని అంటున్నారనీ పార్టీ పేరు చెప్పుకుని ఇల్లు వాడుకున్నారు కానీ అద్దె చెల్లించాలన్న విషయానికి వస్తే చేతులెత్తేస్తున్నారని రామాంజనేయులు, ఆయన భార్య సరిత మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మీ అంతర్గత విభేదాలతో మమ్మల్ని ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తే ఎలా అంటూ మీడియా ముందు తమ గోడును వెళ్ల బోసుకుంటున్నారు. పార్టీ పట్ల గౌరవం ఉందనే ఇంతకాలం నమ్మకంగా ఎదురుచూశాం. కానీ ఇప్పుడు బాకీ చెల్లించక పోవడం వల్ల మేము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటికైనా పార్టీ నాయకులు స్పందించి అద్దె బాకీ చెల్లించి న్యాయం చేయాలని కోరుతున్నారు. గతంలో ఈ విషయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని వారు తెలిపారు. అద్దె కోసం ఎన్నిసార్లు కోరినా. తీరని బాధ ఎదురవుతోందని, న్యాయం కోసం చివరికి మీడియాను ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. నాకు న్యాయం జరుగకుంటే మా కుటుంబ సభ్యులందరూ కలిసి షాద్ నగర్ పట్టణంలో చౌరస్తాలో కూర్చుని నిరాహార దీక్ష చేస్తామని, అలా కూడా పరిష్కారం కాకుంటే మా కుటుంబం అందరం కలసి పురుగుల మందు త్రాగడానికి కూడా వెనుకాడమని సరిత భర్త రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ గా మారింది. భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ నియోజకవర్గంలో శ్రీ వర్ధన్ రెడ్డి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అందే బాబయ్య హిమాహిమి నాయకులు ఉన్నప్పటికీ కార్యాలయ అద్దెబాకి చెల్లించకపోవడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బాధితులు రోడ్డుపై పడితే పార్టీ పరువు పోతుందని సామాన్య కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు.

# ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో షాద్ నగర్ లో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు..

**జన్మదినం సందర్భంగా ప్రదర్శించబడుతున్న ఎన్టీఆర్" యమదొంగ" చిత్రం**



షాద్ నగర్ లోని సాయిబాబా థియేటర్ లో ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణసంచా కాలుస్తూ ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను కట్ చేసి అభిమానులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు పాలకొండ రజనీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అద్భుత కళాఖండంని రాజమౌళి సినిమా ప్రపంచానికి మరియు అభిమానులకు అందించారని కొనియాడారు. ఇదే థియేటర్లో అప్పట్లో యమదొంగ చిత్రం భారీ విజయాన్ని సాధించిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎప్పటిలాగే అభిమానులు సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. అభిమానులు అందరూ ఎన్టీఆర్ కు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు అందే జంగరాజు, కుడుముల బాలరాజ్, ఇసునాతి సత్యం, కంసాన్పల్లి సలీం, రామస్వామి, బబ్లు, శంకర్ రాథోడ్, రాజు, నర్సింగ్ రావు, బూరుగుల రమేష్, కుమార్, కంసాన్పల్లి సాయి, విజయ్, మల్లేష్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సలీం, వేణు, చంద్రశేఖర్, చంటి, విగ్నేష్, మహేందర్, సుధాకర్, రాజ్, నరసింహ, శంకర్, సంతోష్, అంజి మరియు పెద్ద ఎత్తున యువసేన సభ్యులు, థియేటర్ యాజమాన్యం శంకర్ జంగయ్య పాల్గొన్నారు..

# ఐదుగురు డిజిటల్ అసిస్టెంట్స్‌కి పదోన్నతి

**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):**
అనపర్తి మండలంలో వివిధ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురికి పంచాయితీ సెక్రటరీ గ్రేడ్5గా పదోన్నత లభించింది. మంగళవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డిపిఓ పదోన్నతి ఉత్తర్వులు జారీ చేశారు.దొర శ్రీనివాస్ (ఊలపల్లి 2), కర్రి రాజగోపాల్ రెడ్డి (తాపేశ్వరం 2), కర్రి అరవింద్ రెడ్డి (కొంకుదురు 2), కేశనకుర్తి రాజు (బిక్కవోలు 4), నల్లమిల్లి కోటిరెడ్డి (అనపర్తి 3) సచివాలయానికి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 5 గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన కార్యదర్శుల బృందం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని, మండల అభివృద్ధి అధికారి మండ రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా పదోన్నతి పొందిన కార్యదర్శులను ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎంపీడివో రామకృష్ణారెడ్డి అభినందించారు.



# బిజెపి నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కొకన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలో అహర్నిశలు పనిచేస్తూ ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న నీకు మరొక్కసారి పుట్టినరోజు శుభాకాంక్షలు ఈయొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్, అత్తాపురం మహేందర్ రెడ్డి,కుడుముల బాల్ రాజ్,గణేష్ తదితరులు ఉన్నారు.

# కేశంపేట మండలం లింగదాన గ్రామంలో బీసీ సేన కమిటీ ఎన్నిక



అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప కేశంపేట మండల అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో లింగదాన గ్రామంలో కమిటీ ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్ అసెంబ్లీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ అసెంబ్లీ బీసీ సేన కోశాధికారి చందూలాల్ జమాల్పూర్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ షాద్నగర్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ సీనియర్ నాయకులు కృష్ణయ్య , అధ్యక్షురాలు వరలక్ష్మి ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ బీసీలందరూ ఏకం కావాలని ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్క బీసీని కాపాడతామని బీసీల ఎన్ని సంవత్సరాలైనా వెనుకబాటతనంతో ఉన్నాము కాబట్టి ప్రతి ఒక్కరు ఇకనైనా మేలుకోండి ప్రతి గ్రామ గ్రామాన పట్టణాలలో బీసీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడ వెళ్లిన ,బీసీ సేన సభ్యులకు గ్రామాల పట్టణాలు స్పందించి సహకరిస్తున్నారు నియోజక వర్గంలో ఎక్కడ వెళ్లిన ఇంత మంచి గుర్తింపు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. బిసి సేన లింగదాన అధ్యక్షులు గొడుగు రాజశేఖర్,గండికోటి మహేష్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్ గొడుగు రమేష్ కానుగు మహేష్ భరత్ బాలకృష్ణ నవీన్ సాయి గుమ్మడయ్య హరికృష్ణ చారి వడ్ల సాయి రామకృష్ణ సాయిబాబా రాజు ఆనంద్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆనాటి ఆనందం.. ఆ స్నేహ గీతం

**1990-1991 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**ఫరూక్ నగర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల కలయిక**



పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జీవితం, స్నేహితులు, గురువులతో గడిపిన రోజులను గుర్తు చేసుకునీ జీవితంలోని ఆనాటి మధురాలను ఆస్వాదించడం ఒక గొప్ప అనుభూతి.. ఈ జ్ఞాపకాలు వారిలో ఒక ప్రత్యేకమైన ఆనందాన్ని, అనుబంధాన్ని కలిగిస్తాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ (ఫరూక్ నగర్) ప్రభుత్వ పాఠశాలలో 1990 - 91 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాల ఫరూక్ నగర్ షాద్ నగర్ లో 1990-91 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 34 సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకుని ఆనాటి స్మృతుల్ని నెమరువేసుకున్నారు. అందరు విద్యార్థులు కలసి ఒక్కొక్కరూ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్మృతులను నెమరేసుకొని ఆటపాటలతో అలరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంతో గత స్మృతులతో ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పలబట్ల ఆనంద్, ముబారక్, కూచూరి ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాస్, మంకల రాజు, చిన్న, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
బుధవారం 21-5-2025


# ఏం రాయమంటారు సారూ..?

## అంతా మీ ఇష్టమేనా..!

**షాద్ నగర్ పోలీసు అధికారుల విచిత్ర వైఖరి**

**శాంతి సంఘం సమావేశానికి మీడియాకు లేని సమాచారం**

**శాంతి సమావేశానికి సంబంధించిన వివరాలు అసంపూర్తిగా మీడియాకు విడుదల**

**ఏసీపీ సందేశం కూడా మీడియాకు విడుదల చేయని అధికారులు**

**షాద్ నగర్ గత సంప్రదాయానికి పోలీసు శాఖ చెల్లుచీటి**



షాద్ నగర్ పోలీసులు ఏది అనుకుంటే అదే అమలు చేస్తారు. అంత వారి ఇష్టం. శాంతి సంఘం సమావేశాలు జరిగినప్పుడు అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారికి ముఖ్యమైన సూచన సలహాలు చేయడం శాంతి సమావేశ లక్ష్యం. ముఖ్యంగా ఇరు వర్గాలకు సంబంధించిన చర్చ జరిగినప్పుడు ప్రజలకు ఒక మంచి సమాచారాన్ని అందించడం మీడియా కర్తవ్యం. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసుల తీరు మాత్రం దీనికి భిన్నంగా ఉంటుంది. వారికి ఇష్టం వచ్చిన వారికి ఆహ్వానాలు ఇష్టం లేకపోతే ఎవరిని పిలవరు. ఇప్పుడు పిలిచినా పిలువకపోయినా విషయమేమిటంటే బక్రీద్, వీర హనుమాన్ జయంతిలను పురస్కరించుకొని ప్రభుత్వం శాంతి సంఘం సమావేశాలను ఏర్పాటు చేసేందుకు పోలీసు శాఖను ఆదేశించింది. అయితే పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో శాంతి సంఘం సమావేశం మంగళవారం స్థానిక ఏసిపి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఏసిపి రంగస్వామి, పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర సిఐలు ఎస్సైలు హాజరయ్యారు. అదేవిధంగా పట్టణ ప్రముఖులు హిందూ ముస్లిం ఇరు వర్గాలకు చెందిన బడా నాయకులు కార్యకర్తలు అందరూ హాజరయ్యారు. అంతవరకు బాగానే ఉంది. శాంతి సంఘం సమావేశంలో జరిగిన చర్చలు ముఖ్యమైన అంశాలు ప్రజలకు చేరాల్సిన సమాచారం లభించాలంటే కచ్చితంగా మీడియా అవసరం. కానీ మీడియాకు ఇలాంటి సమాచారం అందించలేదు. ఇరు వర్గాలను పిలుచుకొని పోలీసు అధికారులు కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా మమ అనిపించారు. నిన్న బదిలీ అయిన ఏసిపి రంగస్వామి ఇతర అధికారులు సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా మైనార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ప్రముఖ రియాల్టర్ సామాజికవేత్త ఇబ్రహీం మాట్లాడినట్టు పోలీసులు మీడియాకు రెండు వీడియోలను విడుదల చేశారు. కేవలం పాల్గొన్న వారి పేర్లు మాత్రమే మీడియాకు పెట్టారు. అసలు శాంతి సంఘ సమావేశంలో ఏం చర్చ జరిగింది ప్రజలకు అందాల్సిన విలువైన సమాచారం ఏమిటో పత్రిక ప్రకటనలో విడుదల చేయలేదు. మీడియా గ్రూపుకు సంబంధించి కేవలం రెండు మైనార్టీ నాయకుల వీడియోలు రెండు ఫోటోలు అవి కూడా ఆ ఇద్దరు నాయకులవి మాత్రమే పెట్టారు. అసలు పోలీసు శాఖ అందరిని భాగస్వాములు చేసి పండుగల సందర్భంగా స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా సహకరించేందుకు కృషి చేయాలి కానీ ముఖ్యమైన మీడియా ప్రతినిధులను పిలవకుండా ఇరు వర్గాల ముఖ్య నాయకులను పిలిచి అదికూడా ఒకే వర్గానికి చెందిన ఇద్దరు నాయకులవి మాత్రమే మీడియాకు వీడియోలు విడుదల చేయడం పట్ల మీడియా ప్రతినిధులు కూడా ఆశ్చర్యానికి గురవుతున్నారు. గతంలో ఈ సంప్రదాయం ఎప్పుడూ లేదు. ఎప్పుడు శాంతి సంఘం సమావేశాలు జరిగిన మీడియాకు ఆహ్వానం ఉండేది. ప్రముఖులు ఇరువర్గాల నాయకులు ఎవరు ఏం మాట్లాడారు అన్ని విషయాలను మీడియా ప్రజలకు చేర్చేది. కానీ ఇప్పుడు స్థానిక పోలీసులు మాత్రం అంతా మా ఇష్టం అన్నట్లు శాంతి సంఘ సమావేశాన్ని కొంతమందికి పరిమితం చేసి చేతులు దులుపుకోవడం గమనర్హం. ఇదే సమావేశంలో మరో వర్గం హిందూ నాయకులు కూడా పాల్గొన్నారు వారికి సంబంధించిన మాట్లాడిన ఫోటోలు వీడియోలు మాత్రం పోలీసులు మీడియాకు విడుదల చేయలేదు. అసలు ఎవరు ఏం మాట్లాడారో కూడా తెలియదు. ఇది పక్కన పెడితే కనీసం ఏసిపి రంగస్వామి స్థానిక ప్రజలకు ఈ పండుగల సందర్భంగా ఏం సందేశం ఇచ్చారో కూడా మీడియాకు తెలియదు. కట్టే కొట్టే తెచ్చే అన్నట్టు పేర్లు రాసి రెండు వీడియోలు రెండు ఫోటోలు వేసి మమ అనిపించారు. మరి ఈ వ్యవహారం ఎందుకు ఇలా జరిగిందో పట్టణ సీఐ విజయ్ కుమార్ కే ఎరుక..?

### షాద్ నగర్ పోలీసులు విడుదల చేసిన ప్రెస్ నోట్ ఇదే..

అందరికి నమస్కారం, రాబోయే బక్రీద్ పండుగ మరియు హనుమాన్ జయంతి శోభాయాత్ర (22.05.25) దృష్ట్యా ఈరోజు ఏసీపీ షాద్ నగర్ గారి కార్యాలయంలో %బాజూ% గారి ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి మీటింగ్ నందు షాద్నగర్ %బానూ% గారు, కేశంపేట %బానూ% గారు, షాద్నగర్ రూరల్ %జ×% గారు, కొందుర్గు %బానూ% గారు, చౌదరి గూడెం %బానూ% గారు,అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ షాద్ నగర్ గారు, శానిటరీ ఇన్స్పెక్టర్ షాద్ నగర్ మున్సిపాలిటీ గారు మరియు హిందూ మరియు ముస్లిం సమాజ పెద్దలు దాదాపు 60 మంది సభ్యులు హాజరయ్యారు.

## బొడ్రాయి ప్రతిష్ఠ..

## మన గ్రామీణ సంస్కృతికి నిదర్శనం

**బిఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్**

**వెలిజర్ల లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం**



బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం మన గ్రామీణ ప్రాంత దైవ సంస్కృతికి నిదర్శనమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ అన్నారు. వెలిజర్ల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బొడ్రాయిని గ్రామ దేవతగా భావించి, అమ్మవారికి బోనాలు సమర్పించడం గ్రామీణ ప్రజల ఆనవాయితీ అని, భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేస్తే మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామ మధ్యలో ప్రతిష్టించే బొడ్రాయిని శక్తి స్వరూపిణిగా భావిస్తూ బోనాల ఉత్సవాలు, ఇతర ఉత్సవాల భక్తి కార్యక్రమాలలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసి గ్రామీణ ప్రజల మొక్కలు తెలుసుకోవడం మన గ్రామీణ హిందూ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత మూడు రోజులపాటు గ్రామంలో వివిధ దేవత మూర్తుల దేవాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలతో పాటు బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక భావనతో నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సవాలలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, నాయకులు లక్ష్మణ్ నాయక్, వీరేశం గుప్తా, చందు నాయక్, అశోక్ రెడ్డి, శివరాజ్ గౌడ్, జంగయ్య, సంతోష్ నాయక్, లక్ష్మయ్య, విష్ణు గౌడ్, దొడ్డి రవి, రఘు గౌడ్, యాదయ్య, సురేష్, వెంకటేష్, మహేష్ తదితరులు మరియు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. కెపి

# బ్యాటరీ పేలి వాహనాల షెడ్డు ధ్వంసం..!

**షాద్ నగర్ లో ఘటన**

**6 వాహనాలు అగ్నికి ఆహుతి**

**కాలి పూర్తిగా బూడిదైన డిజైర్ కారు**



ఓ వాహనాల షెడ్డులో నిలిపిన ఇండికా కారులో అకస్మాత్తుగా బ్యాటరీ మొత్తం షెడ్డు దగ్ధం అయింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని హైదరాబాద్ ఓల్డ్ జాతీయ రహదారి రోడ్డులో ఉన్న “ధన గ్యారేజ్” లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మంగళ వారం ఉదయం తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో ధన గ్యారేజ్ లో నిలిపి ఉన్న ఓ ఇండికా బ్యాటరీ పేలింది. పక్కనే ఉన్న వాహనాలకు ఈ మంటలు అంటుకోవడంతో ఆరు వాహనాలు కాలిపోయాయి. ఒక 18 మోడల్ షిఫ్ట్ డిజైర్ వాహనం కాలి బూడిద అయ్యింది. అదేవిధంగా ఆల్టో, జీతో గూడ్స్ వెహికల్, ఇండికా, రెండు హుండాయ్ ఎక్సెంట్ కార్లు మంటలకు ధ్వంసం అయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. బుచ్చి గూడ కు చెందిన ధన గ్యారేజ్ యజమాని గణేష్ ఎప్పటిలాగే రాత్రి పనులు చేసుకుని గ్యారేజ్ కు తాళం వేసి వెళ్ళిపోయారు. అయితే ఇండికా కార్లు ఏం జరిగిందో తెలియదు కానీ ఒక్కసారిగా బ్యాటరీ పేలిందని ఆ మంటలు ఇతర వాహనాలకు అంటుకొని ఇలా జరిగిందని చెబుతున్నారు. సంఘటన జరిగిన సమయంలో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు అక్కడికి హుటాహుటిన చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే ఆరు వాహనాలు దగ్ధం అయ్యాయి. దాదాపు 15 నుండి 20 లక్షల వరకు నష్టం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.



# వామపక్షాల ధర్నా...




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంజయ్య భవన్ కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నానాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. తుడుం అనిల్ కుమార్ అధ్యక్షులు. 20 మే2025 నాడు బహుజన ,వామ పక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 4 లేబర్ కార్డులను రద్దు చేయాలి మరియు అసంఘటిత, సంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మరియు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతు భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని,పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత, కనీస కార్మిక చట్టాలు అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పుననుసరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని. ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని రంగాలలో ని పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐసిటియు రాష్ట్ర నాయకులు కర్ర దానయ్య ,జి.శివాని, ఎం రాజు, నరసింహ,యాదగిరి ,బి.ఎల్.టి.యురాష్ట్ర నాయకులు ,కె.హెచ్.పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్,బిఎఫ్ టి యు నాయకులు ప్రసాద్,టియుసిఐ రాష్ట్రనాయకులు,ఎఐఎఫ్ టియు ,రాష్ట్ర,నాయకులు, మల్లేష్,రాష్ట్ర,నాయకులు, యకయ్య,టీ.ఎఫ్ .టీ.యూ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.యాదగిరి,టీ,యస్,కే,పి, యస్, రాష్ట్ర అధ్యక్షులు, మైలరం,జంగయ్య, రాష్ట్ర నాయకులు, గ్యార సాలయ్య,యస్,ప్రభాకర్,
కే,హెచ్,పి,యస్,రాష్ట్ర,నాయకులు,యం,వెంకటయ్య,టీ.వి.వి.యు,తెలంగాణ వ్యవసాయ వృతి దారుల సంఘం,రాష్ట్ర అద్యక్షులు,డోలక్ యాదగిరి, పి.వి.కే.వి.రాష్ట్ర నాయకులు, శేక్ శావాలి, ఐ.ఎఫ్.టీ.యూ, జాతీయ నాయకులు, సునీత,ప్రగతీ శీల మహిళల సంఘం,రాష్ట్ర నాయకురాలు,మేకల రాజేందర్,గంగా శంకర్,బహుజన మున్సిపల్ యూనియన్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, యస్, డి,సైయ్యద్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని.ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్నిప్రైవేట్పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం 21-5-2025



# రాహుల్ గాంధీ దేశ భక్తిని ప్రశ్నించే స్థాయి కిషన్ రెడ్డికి లేదు

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.”

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడుతు, ట్విట్టర్లో అభ్యంతరంగా పోస్టులు పెడుతున్నారని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని టీపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడారు. ఆరేషన్ సిందూర్ గురించి ముందుగానే పాకిస్తాన్ కి తెలియజేసాం అని విదేశాంగ శాఖ మంత్రి చెప్తే దేశ ప్రజలకు అనుమానం రాదా ఆపరేషన్ సింధూర్ పై దేశ ప్రజలకు తెలియజేయమని అత్యవసర పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని రాహుల్ గాంధీ చెప్పడం తప్పు అని, ఆపరేషన్ సింధూర్ పై సామాన్యులకు కూడా అనుమానాలు ఉన్నాయి అవి నివృత్తి చేయాలని చెప్పడం తప్పు అని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ పై బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారని, ఇందిరాగాంధీ పరిపాలనను ఈ రోజు దేశ ప్రజలు గుర్తుచేకుంటున్నారు అని అన్నారు. ఇందిరాగాంధీ పరిపాలన స్వర్ణ యుగం అని, ఆమె తీసుకున్న ప్రతిష్ఠమైన నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ఉక్కు మహిళగా గుర్తింపు తెచ్చుకుంది అన్నారు. ఈ దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్ గాంధీ కుటుంబ త్యాగాల ముందు మీ కుప్పి గంతులు చిన్నవి అన్నారు. ఈ రోజు దేశంలో మేధావులు, మాజీ సైనికాధికారులు, సామాన్య ప్రజలకు కూడా అనేక అనుమానాలు ఉన్నాయి అన్నారు. ఆరేషన్ సిందూర్ కి ప్రతి క్షణం కాంగ్రెస్ పార్టీ సంపుర్ణ మద్దతు తెలియజేసారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని, రాహుల్ గాంధీ గారి దేశ భక్తి మీద మాట్లాడే అర్హత కిషన్ రెడ్డి, మోడీ కి కూడా లేదు అన్నారు. వెంటనే కిషన్ రెడ్డి రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ దొంగ డిక్లరేషన్ ఇచ్చారని హరీశ్ రావు సన్నాసి మాటలు మాట్లాడుతున్నార నీ16 నెలలో కాంగ్రెస్ చేసిన డిక్లరేషన్ తో తెలంగాణ ప్రజలు ఫలాలు పొందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమిషనర్లను నిర్వీర్యం చేస్తే నేడు అన్ని కమిషనర్ లకు చైర్మన్లను ఏర్పాటు చేశాం అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని 10 ఏళ్లు బీఆర్ఎస్ పార్టీ మోసం చేసింది 10 ఏళ్ళు అన్ని వర్గాలను మోసం చేస్తూ దారుణమైన పరిపాలన చేశారు అని, దోచుకున్న సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టడానికి కేటీఆర్ హరీశ్ రావు వ్యూహాలు రచిస్తున్నారని అన్నారు.

# కార్మిక చట్టాలు అమలుచేసి లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి

**తెలుగు వెలుగు ప్రతినిది, అశ్వారావుపేట**




కార్మిక చట్టాలు అమలు చేయాలని లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మికులకు మార్కెట్లో పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఒకవైపు పోరాటాలు నిర్వహిస్తుంటే మరొకవైపున కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టలను, నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులను బిక్షగాళ్లను చేసే కుట్రలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. అనేక త్యాగాల ఫలితమే కార్మిక చట్టాలని ఆ చట్టాలను సవరించి పెట్టుబడుదారులకు కార్మికులను బలి పెట్టే కార్మిక కోడ్లను తీసుకువస్తుంటే కార్మిక వర్గం చేతులు ముడుచుకొని కూర్చోదని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను పాలకులు మార్చుకునేంతవరకు అలుపెరిగిన పోరాటాలు నిర్వహిస్తారని అంతిమంగా కార్మిక వర్గానిదే విజయమని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను భ్రష్టు పట్టించి పారిశ్రామికవేత్తలకు కట్టపెట్టే ప్రయత్నాలు చేశారని దాని ఫలితంగానే అన్ని వ్యవస్థలు సంక్షోభంలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసు పాక నరసింహారావు, నాగమణి, తిరుపతమ్మ, విష్ణుకుమారి, సీత, కృష్ణవేణి, సుజాత, గిరిజన సంఘం జిల్లా నాయకులు సోడెం ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సేన మహిళ కమిటీలు

### చౌదరిగూడ లో భారీ సంఖ్యలో మహిళా కమిటీలు

### ముఖ్య అతిథి జాతీయ బిసి సేన అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్






అధ్యక్ష కార్యవర్గ%శీ% ఎన్నిక అధ్యక్షురాలు సుంకరి లక్ష్మి ఆలుగొండ లలిత ప్రధాన కార్యదర్శి బోడంపాటి వసంత కార్యదర్శి గొల్ల నాగమణి కోశాధికారి సాజిద ముఖ్యఅతిథి జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ జిల్లా నాయకులు సదర్ శ్రీనివాస్ యాదవ్ షాద్నగర్ టౌన్ ఉపాధ్యక్షులు వరప్రసాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి శేకరప్ప నియోజకవర్గ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి భూష%శీ%నరేష్ ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ టౌన్ అధ్యక్షురాలు కాట%శీ% భాగ్యలక్ష్మి గౌడ్ ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజు ప్యాట శ్రీకాంత్ ముఖ్యఅతిథి కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ అన్ని రంగాలలో ముందు ఉండాలని రాజకీయ చైతన్యం పెరగాలని దేనికి భయపడకుండా ముందడుగు వేయాలని ఎల్లవేళలా బీసీ సేన మీ వెంటే ఉంటుందని మీరు ధైర్యంతో ముందడుగు వేసేనే భవిష్యత్ తరాలు మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు గ్రామ పెద్దలు మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు పడకంటి వెంకటేష్ మాసుల సత్తయ్య ఇలీటం రమేష్ పొట్టి భాను ప్రకాష్ పొట్టి కుమార్ గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతియాలనే కుట్రతోనే నోటీసులు

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



రాజకీయ కక్షతో కేసీఆర్ గారి ప్రతిష్టను దెబ్బతీయడానికే కాళేశ్వరం కమిషన్ పేరుతో నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి నదిలో తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోతున్నామని ఎంత బాధ పడ్డామో అందరికీ తెలుసన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ పార్టీ వాళ్లకు మొదటి నుంచి కడుపు మంటగా ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. తెలంగాణ బాగుపడటం, పేదలు బాగుపడటం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ ఇష్టం ఉండదన్నారు. ప్రజలు ఎప్పటికీ పేదరికంలో ఉంటేనే తమకు పదవులు వస్తాయని భావించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. కేసీఆర్ గారు తెలంగాణలో బీడు భూములన్నింటికీ నీళ్లు వచ్చేలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదటి నుంచి కుట్రలు పన్నుతూ అనేక కేసులు వేసిన విషయం కూడా ఈ సందర్భంలో మనం గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అదే కుట్రలో భాగంగా అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీకి పగుళ్లు రావడం.. ఆ వెనువెంటనే కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎన్‌డీఎస్ఏ అధికారులు పడవల్లో వచ్చి ఫొటోలు తీసి ప్రచారం చేసిన విషయం కూడా అందిరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టు పై ప్రజలందరినీ కన్ఫ్యూజన్ కు గురి చేశారని అన్నారు. ఈ కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడానికి తన జీవితాన్ని పణంగా పెట్టిన కేసీఆర్ గారిపై కాంగ్రెస్ చేస్తోన్న కుట్రల్లో భాగంగానే కేసీఆర్ గారికి నోటీసులు అందజేశారని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా భావించి ఆమరణ నిరాహార దీక్ష చేసిన నాయకుడు కేసీఆర్ గారు అని గుర్తు చేశారు. కేసీఆర్ గారి ప్రతిష్టను, ఆయన పేరును దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి కమిషన్లు ఏర్పాటు చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టు అన్న విషయం గుర్తించాలన్నారు. రాజకీయ కుట్రతో, కక్షతో వేసిన ఇలాంటి కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్నే గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలోనే నిజాలన్ని బయటకు వస్తాయని.. పాలు ఏవో.. నీళ్లు ఏవో ప్రజలకు స్పష్టత వస్తుందని అన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో ముఖ్యమంత్రి సహాయనిధి : బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో ముఖ్యమంత్రి సహాయనిధి పనిచేస్తుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన 37,500రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం బండి రమేష్ అందజేశారూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, పి ఆర్ నాయుడు, రాజు ముదిరాజ్, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకి బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

### బాలనగర్ ఓల్డ్ విలేజ్ ఆలయంలో

# పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బాలానగర్ ఓల్డ్ విలేజ్‌లో ఉన్న పురాతన హనుమాన్ దేవాలయాన్ని యం.ఎల్. ఎ మాధవరం కృష్ణారావు స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలసి సందర్శించారు. అనంతరం భక్తులు మరియు స్థానికుల విజ్ఞప్తి మేరకు ప్రహారి గోడ, ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలనీ కోరడం తో యం.ఎల్.ఎ మాట్లాడుతూ సొంత నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి, ఎలిజాల యాదగిరి, దేవాలయము కమిటీ సభ్యులు, ఖాజా, బాబా, మహిళా నాయకులూ కవిత, సుజాతగౌడ్, భారతి, రేణుక, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# ఆనందమానందమాయే..

### 1993-1994 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


### నందిగామలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యను అభ్యసించిన 1993–1994 సంవత్సర విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి గుర్రం రవీందర్ రెడ్డి ప్రహ్లాద రావు తో పాటు పూర్వ విద్యార్థులు వారిని కలుసుకొని సన్మానించారు. ఆనందమానందమాయే మది ఆశలనందమాయే అంటూ పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. తమ ఉన్నతికి గురువులు కారణమని వారికి పాద పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చందర్ అలియాస్ చందు రిపోర్టర్ తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని పూర్వ విద్యార్థులతో ఆటపాటలతో అలరించారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**



అశ్వారావుపేట మండలంలో మంగళవారం జరిగిన వివాహ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. మండలంలోని పండువారిగూడెం గ్రామానికి చెందిన పెనుమత్స బాబు కుమారుడు శశాంక్ వర్మ%-%హిమజల వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న జారె నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో హరీశ్ సమావేశం

**కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యత**

**కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు**

**మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కొనసాగుతున్న విచారణ**




కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందుకున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ భేటీ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగింది. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావాల్సి ఉండటంతో, ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు జూన్ 5న విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్‌తో పాటు, గత ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్ రావు, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు కూడా కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరిగాయి. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రాజెక్టు రూపకల్పన, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల పర్యవేక్షణ వంటి అంశాల్లో వీరి పాత్ర కీలకంగా ఉంది. ఈ నేపథ్యంలోనే కమిషన్ నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణ తీసుకోనుంది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో పాటు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలోనూ నాణ్యతా లోపాలున్నాయన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఈ కమిషన్ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, డిజైన్, నాణ్యత నియంత్రణ, చెల్లింపులు, అకౌంట్స్ వంటి అంశాలపై దృష్టి సారించింది. నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు సహా పలువురిని ఇదివరకే విచారించి, వారి నుంచి వివరాలు సేకరించింది.

# డీడీ నెక్స్ట్ లెవల్ చిత్రం'పై చట్టపరమైన చర్యలు: టీటీడీ పాలకమండలి నిర్ణయం

**నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం**

**సోషల్ మీడియాలో వివరాలు వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

**శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసిన సినిమా బృందంపై చర్యలకు ఆమోదం**

**తిరుమల కొండల్లో పచ్చదనం 80 శాతానికి పెంపు**

**స్విమ్స్‌కు అదనపు చేయూత ఇవ్వాలని నిర్ణయం**




తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఈ ఉదయం జరిగిన సమావేశంలో భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, వైద్య సేవలు, భద్రతాంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా, శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన 'డీడీ నెక్స్ట్ లెవల్' చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ వివరాలను బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

### పచ్చదనం పెంపునకు పెద్దపీట

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో పచ్చదనాన్ని మరింతగా పెంచాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం 68.14 శాతంగా ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ సహకారంతో 80 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత దశలవారీగా నిధులు విడుదల చేయనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.74 కోట్లు, 2026-27లో రూ.1.13 కోట్లు, 2027-28లో రూ.1.13 కోట్లను అటవీశాఖకు అందజేయాలని నిర్ణయించింది.

### ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) రూపొందించాలని బోర్డు తీర్మానించింది. ఇందుకోసం ఆర్కిటెక్ట్‌ల నుంచి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించనుంది.

### విశ్రాంతి భవనాల పేర్ల మార్పు, క్యాంటీన్ల లైసెన్స్ ఫీజు

తిరుమలలోని విశ్రాంతి భవనాల పేర్ల మార్పు విషయంలో స్పందించని ఇద్దరు దాతలకు చెందిన గృహాల పేర్లను టీటీడీయే మార్చాలని నిర్ణయం తీసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే, తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశానికి ఆమోదం తెలిపారు. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరున్న సంస్థలకు ఈ క్యాంటీన్లను అప్పగించాలని నిర్ణయించారు.

### స్విమ్స్‌కు అదనపు చేయూత

రాయలసీమ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆర్థిక సహాయాన్ని పెంచుతూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏటా అందిస్తున్న రూ.60 కోట్లకు అదనంగా మరో రూ.71 కోట్లు ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. స్విమ్స్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని, 85 శాతం నిర్మాణాలు పూర్తయిన ఆంకాలజీ, పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి భవనాల మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. శ్రీవారి వైద్య సేవలను కూడా విస్తృతం చేయాలని తీర్మానించారు.

### ఇతర కీలక నిర్ణయాలు

ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను సందర్శించే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింతగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్థులను బదిలీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని, అవసరమైతే స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకోవాలని ఆమోదించారు. తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా యాంటీ డ్రోన్ టెక్నాలజీని వినియోగించాలని నిర్ణయించి, తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింతగా పెంచాలని తీర్మానించారు. తుళ్లూరు మండలం అనంతవరంలోని టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రూ.10 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

## చురుగ్గా నైరుతి రుతుపవనాలు..

# ముందుగానే తొలకరి!..




విశాఖ: దేశవ్యాప్తంగా ఈ ఏడాది వర్షాలు ముందుగానే పలకరించనున్నాయి. ఐదు రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) స్పష్టం చేసింది. దక్షిణ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించిన రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు ఐఎండీ తెలిపింది. మే 25వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో వచ్చే వారం రోజులు వర్షాలు ఉధృతి కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది. కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, వైఎస్సార్, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలకు అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. నిన్న(సోమవారం) రేపల్లెలో 9 సెం.మీ వర్షపాతం నమోదైంది.

## శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతుంది



**తెలుగు వెలుగు...(ఏరు గట్ల మండల)**

నిజామాబాద్ జిల్లా ఎయిర్ గట్ల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఏరుగట్ల పాఠశాలలో ఈనెల 20వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరిగే వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల తో పాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొంటున్నారని మండల విద్యాధికారి బి ఆనంద్ రావు సారు తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమం వృత్తి నైపుణ్యం పెంపునకు విద్యార్థులలో భాషా నైపుణ్యం గణిత సంబంధిత మౌలిక అభ్యాసన సామర్థ్యాల పెంపునకు ఈ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాధి కారి తెలిపారు ఈ కార్యక్రమంలో సిఆర్పిలు మహేందర్ గంగా ప్రసాద్ లు పాల్గొన్నారు




## ఏపీలో 'వందే భారత్' డిపో రెడీ!



**విజయవాడ :** దేశంలోనే రెండో అతిపెద్ద రైల్వే జంక్షన్ విజయవాడ కావటం తో ఇక్కడ వందేభారత్ రైళ్లకు మెయింటెనెన్స్ స్టేషన్ అవసరమన్న ఉద్దేశ్యంతో రైల్వేబోర్డు వందేభారత్ ఎక్స్ప్రెస్ రైళ్ల మెయింటెనెన్స్ డిపో ఏర్పాటుకు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. విజయ వాడలో మిల్క్ ఫ్యాక్టరీ ఎగువన ఫ్లై ఓవర్కు సమీపంలో రైల్వే యార్డుకు దగ్గరగా దీనిని ఏర్పాటు చేశారు. ఇప్పటికే వందేభారత్ రైళ్లకు సరిపడా అతిపెద్ద డిపోను ఏర్పాటు చేశారు.


## కేసీఆర్కు నోటీసులు.. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. విచారణకు వెళ్తారనే అనుకుంటున్నా నన్నారు. అయితే చట్టం ముందు అందరూ సమానమేనని ఆయనని చెప్పారు. తప్పు చేయక పోతే భయం ఎందుకు అంటూ ను సూటిగా ప్రశ్నించారు.

## కేసీఆర్తో హరీశ్ రావు భేటీ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్తో ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్ హౌస్లో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో వచ్చే నెల 5న విచారణకు రావాలని కేసీఆర్, హరీశ్, ఈటలకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఆ అంశంలో న్యాయపరంగా ఎలా ముందుకెళ్లాలన్నది వారి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.



# సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

**మినీ అంగన్‌వాడీలకు పూర్తి జీతాలివ్వాలని సీఎంకు హరీశ్ రావు లేఖ**

**రూ.13,650 నుంచి రూ.7,800కి జీతాలు తగ్గించడంపై ఆగ్రహం**

**మూడు నెలలే పెంచిన జీతం.. తర్వాత కోత విధించారని ఆరోపణ**

**బీఆర్ఎస్ జీవోనే కాంగ్రెస్ మళ్లీ ఇచ్చి ప్రచారం చేసుకుందని విమర్శ**




తెలంగాణలో మినీ అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మినీ అంగన్‌వాడీలను పూర్తిస్థాయి అంగన్‌వాడీలుగా గుర్తించి, వారికి పెంచిన వేతనం పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 3,989 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నిరుపేద వర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని హరీశ్ రావు తన లేఖలో గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి సేవలను గుర్తించి, 2023 సెప్టెంబర్ 5వ తేదీన వారిని అంగన్‌వాడీలుగా ప్రమోట్ చేస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఆ ఉత్తర్వులు అప్పట్లో అమలు కాలేదని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క బాధ్యతలు స్వీకరించి, మినీ అంగన్‌వాడీలను అంగన్‌వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేశారని హరీశ్ రావు పేర్కొన్నారు. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోనే మళ్లీ కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల పాటు మినీ అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ పే గ్రేడ్ ప్రకారం రూ.13,650 వేతనం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మళ్లీ వారి వేతనాన్ని మినీ అంగన్‌వాడీ స్కేల్ అయిన రూ.7,800కి తగ్గించిందని హరీశ్ రావు విమర్శించారు. పెంచిన వేతనాలను తగ్గించే కొత్త సంప్రదాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని, ఇలాంటి ప్రభుత్వం దేశంలో మరెక్కడా ఉండదేమోనని ఆయన ఎద్దేవా చేశారు. ఒకే పనికి రెండుసార్లు జీవోలు ఇచ్చి ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్‌వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదని విమర్శించారు. అంకితభావంతో పనిచేస్తున్న వారి కడుపుకొట్టి, వారి కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడం అన్యాయమని హరీశ్ రావు అన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని, లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేశారు" అని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన ఆరోపణలు గుప్పించారు.

# చరిత్రలో మొదటిసారిగా స్వర్ణ దేవాలయంలో లైట్లు ఆపేసిన వేళ...!

**- స్వర్ణ దేవాలయంపై పాకిస్థాన్ దాడికి యత్నం - చరిత్రలో తొలిసారి ఆలయం లైట్లు ఆఫ్**

**- పాక్ క్షిపణులను గుర్తించేందుకే ఈ నిర్ణయం - భారత సైన్యం సమర్థంగా దాడిని తిప్పికొట్టింది**

**- ఆలయ నిర్వాహకుల పూర్తి సహకారం - 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాక్ అక్కసుతో కుట్ర**




పంజాబ్ అమృత్ సర్ లోని పవిత్ర స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ పన్నిన భారీ కుట్రను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిందని ఆర్మీ ఉన్నతాధికారులు తాజాగా వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా, పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణులను గుర్తించేందుకు చరిత్రలో తొలిసారిగా స్వర్ణ దేవాలయంలో విద్యుత్ దీపాలను ఆర్పివేయాల్సి వచ్చిందని వైమానిక దళ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్ తెలిపారు. ఈ ఘటనపై లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్ మరిన్ని వివరాలు వెల్లడిస్తూ, "దేశంలో అంతర్గత అశాంతిని రెచ్చగొట్టేందుకు పాకిస్థాన్ ఇక్కడి ప్రార్థనా స్థలాలపై దాడులకు పాల్పడవచ్చని మేం ముందే అంచనా వేశాం. మా అంచనాలకు అనుగుణంగానే, పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయంపై దాడికి పాక్ కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాల నుంచి మాకు కచ్చితమైన సమాచారం అందింది," అని అన్నారు. "అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయానికి ముప్పు పొంచి ఉందని తెలియజేయగానే, ఆలయ నిర్వాహకులు మాకు అన్ని విధాలా సహకరించారు. ఆయుధాలతో ఆలయంలోకి ప్రవేశించేందుకు అక్కడి ప్రధాన గ్రంథి (గురుద్వార్ పర్యవేక్షకుడు) సైనికులకు ప్రత్యేకంగా అనుమతులు మంజూరు చేశారు. ఇది చాలా కీలకమైన విషయం" అని ఆయన గుర్తుచేసుకున్నారు. "దేవాలయంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మా సైనికులు ఆయుధాలతో మోహరించడానికి అనుమతి లభించింది. అంతకుమించి, పాక్ ప్రయోగించే క్షిపణులను స్పష్టంగా గుర్తించడానికి వీలుగా స్వర్ణదేవాలయంలోని లైట్లను ఆపివేయించారు. బహుశా చరిత్రలో అన్ని సంవత్సరాలుగా వెలుగుతున్న ఆ లైట్లను ఆపివేయడం ఇదే మొదటిసారి కావచ్చు. వారి సహకారానికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటాం" అని లెఫ్టినెంట్ జనరల్ సుమర్ ఇవాన్ పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ మరింత కక్ష పెంచుకుని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి తెలిపారు. "మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ దళాలు పాకిస్థాన్ సైన్యం పన్నిన కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాయి. మన పవిత్ర స్వర్ణ దేవాలయంపై చిన్న గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను గాల్లోనే కూల్చివేశారు" అని ఆయన వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పాకిస్థాన్ వందలాది డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని, మన ఎస్-400, ఆకాశ్ వంటి అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు వాటిని అద్భుతంగా ఎదుర్కొని, నేలమట్టం చేశాయని మేజర్ జనరల్ శేషాద్రి వెల్లడించారు.

# ఇంటర్నెట్ లో ఓ రేంజిలో ట్రెండింగ్ అవుతున్న 'తెలంగాణ'... కారణం ఇదే!

**హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీల సందడి**

**నగరానికి వెల్లువెత్తుతున్న అంతర్జాతీయ గుర్తింపు**

**సోషల్ మీడియాలో లక్షల వ్యూస్, హ్యాష్‌ట్యాగ్‌ల హోరు**

**తెలంగాణ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్న సుందరీమణులు**

**మునుపెన్నడూ లేని విధంగా పోటీలకు విశేష స్పందన**




తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఇంటర్నెట్ లో టాప్ లెవల్లో ట్రెండింగ్ అవుతోంది. అందుకు కారణం అందాల పోటీలే. హైదరాబాద్ నగరం ఇప్పుడు అంతర్జాతీయ అందాల పోటీలకు కేంద్ర బిందువుగా మారింది. ప్రతిష్ఠాత్మకమైన 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇస్తుండటంతో, భాగ్యనగరానికి ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం లభిస్తోంది. ఈ పోటీల కారణంగా హైదరాబాద్ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. వివిధ దేశాలకు చెందిన అందాల రాణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వారు తమ అనుభవాలను, హైదరాబాద్ నగర సౌందర్యాన్ని, ఇక్కడి విశేషాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. దీంతో వారి పోస్టులకు లక్షలాది వ్యూస్ వస్తుండగా, వేల సంఖ్యలో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన మిస్ వరల్డ్ పోటీలతో పోలిస్తే, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ ఎడిషన్‌కు వస్తున్న స్పందన అపూర్వమని, సోషల్ మీడియా పోస్టుల ద్వారా వెల్లడవుతోంది. సాధారణంగా మిస్ వరల్డ్ పోటీలు ఎక్కడ జరిగినా వాటికి ప్రపంచవ్యాప్తంగా మంచి ప్రచారం లభిస్తుంది. అదొక అంతర్జాతీయ వేడుక కాబట్టి స్పందన కూడా అదే స్థాయిలో ఉంటుంది. అయితే, ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ 72వ ఎడిషన్‌కు గతంలో ఎన్నడూ లేనంతగా ఆన్‌లైన్‌లో స్పందన వస్తుండటం విశేషం. దీనికి తోడు, ఈ అందాల తారలు ప్రతీరోజూ తెలంగాణలోని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తున్నారు. వారి పర్యటనల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చూడచక్కని ప్రాంతాల గురించి కూడా ప్రపంచానికి తెలుస్తోంది. ఇది హైదరాబాద్ నగరానికే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది.

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ



ఈ నెల 18న చార్మినార్ పరిసర ప్రాంతాల్లోని గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, %ఋూ్రాణజూ% సీఎండీ ముషారఫ్‌లతో కమిటీ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగు ప్రతిపాదనలతో సూచనలు చేయనున్న కమిటీకమిటీ నివేదిక సమర్పించిన అనంతరం సీఎం, డిప్యూటీ సీఎం, ఉన్నతాధికారుల సమక్షంలో సమీక్ష.

## 9 ఏండ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై భూకబ్జా కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ సస్పెండ్




వరంగల్ పరిధిలోని ఏజే మిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె. వెంకట రత్నంను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా.. తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో 9 ఏండ్ల క్రితం మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించిన నందుకు.. అలాగే మరో కేసులో మహిళా నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ

## మన టైం వచ్చినప్పుడు సినిమాలు చూపిద్దాం: జగన్



పార్టీ నాయకులు కష్టాల్లో ఉంటే .. వరుసగా తన నిర్వాకాల వల్ల అరెస్టు అవుతూంటే కనీస న్యాయసాయం లేదా.. నైతిక మద్దతు లేదా.. కుటుంబానికి అండగా ఉండే ప్రయత్నం చేయని జగన్.. అప్పుడప్పుడు మాత్రం మనకూ టైం వస్తుందని.. మనం కూడా సినిమాలు చూపిద్దామని అంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా చేసిన పరిపాలన వల్ల.. అదికారం ఉందనే అహంకారంతో చూసిన , చూపించిన సినిమాల వల్లే ఇప్పుడు ఈ గతి పార్టీ నేతలకు పట్టింది. మళ్లీ అధికారం వస్తుందో రాదో కానీ.. మనకూ టైం వస్తుందని టైంపాస్ కబుర్లు చెప్పి.. పార్టీ నేతల్ని సంతృప్తి పరిచే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ రెడ్డి ఓ సైకిల్ లో తనకు మళ్లీ అధికారం వస్తుందని గట్టి ఆశలు పెట్టుకున్నారు. ఏం చేయకపోయినా చాలని అనుకుంటున్నారు. ఇలాంటి రాజకీయ మనస్థత్వం ఉన్న వారికి లక్ బై చాన్స్ ఓ అవకాసం వస్తుంది కానీ..ఆ తర్వాత పాతాళం నుంచి రావడం అసాధ్యమని అనేక ఉదంతాలు చెప్పాయి. ఓ వైపు కేసులు ముంచుకొస్తూంటే.. మరో వైపు అక్రమాస్తుల కేసుల్లో శిక్షపడే అవకాశం కనిపిస్తూంటే.. మనకంటూ ఓ రోజు వస్తుందని అప్పుడు సినిమాలు చూపిద్దామని చెబుతున్నారు. జగన్ రెడ్డి వ్యవస్థల్ని ఇప్పటికీ తక్కువ అంచనా వేస్తున్నారు. జరుగుతున్న పరిణామాలేమిటో.. గతంలో తాము ఏం చేశారో.. ఇప్పుడు ఎందుకు ఇలా తమ మెడకు చుట్టుకుంటున్నాయో ఆయనకు అర్థం కావడం లేదు. పదవులు ఇచ్చాం .. అనుభవించారు కాబట్టి.. ఇప్పుడు జైలుకు వెళ్తున్న వారెవరికీ సాయం చేయాల్సిన పని లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వంశీ సహా ఎంతో మంది జైళ్ల నుంచి బయటకు రాలేకపోతూంటే.. వైసీపీ అగ్రనేతలు నిస్సహాయు లుగా ఉన్నారు. కాపాడేందుకు ఎలాంటి ప్రయత్నమూ చేయడం లేదు. కనీసం లాయర్ నిరంజన్ రెడ్డితోనూ వాదించేందుకు ఏర్పాట్లు చేయడం లేదు.

## నేటి నుంచి బీటింగ్ రిట్రీట్ వేడుకలు ప్రారంభం



ఆధ్వర్యంలో నిర్వహించే బీటింగ్ రిట్రీట్ వేడుకలు పంజాబ్లోని 3 పాకిస్థాన్ బార్డర్ చెకోపోస్టుల్లో నేడు తిరిగి ప్రారంభం కానున్నా యి. అటారీ- వాఘా, హుస్సేన్వాలా, సడ్కీ చెకోపోస్టుల్లో ఇవాళ సా.6 గం.కు వేడుకలు ప్రారంభమవు తాయి. ఈరోజు కేవలం జర్నలిస్టులకు మాత్రమే అనుమతుంది. సాధారణ పౌరులకు రేపటి నుంచి వేడుకలు చూసేందుకు అవకాశం కల్పించనున్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఈ వేడుకలు ఆపేసిన విషయం తెలిసిందే.

## గుల్జార్ హౌజ్ ప్రమాదం.. కమిటీ ఏర్పాటు

### హైదరాబాద్ గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదంపై



ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ కోసం ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కమిటీలో కమిషనర్ ఆర్వీ కర్ణన్, కలెక్టర్ అనుదీప్, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎండీ ఉన్నారు. కాగా.. ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

## ఉగ్ర అనుమానితులపై తీర్పు రిజర్వ్

ఉగ్ర అనుమానితులు సిరాజ్, సమీర్ కస్టడీ పిటిషన్పై విజయనగరం జిల్లా కోర్టులో వాదనలు ముగిశాయి. ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారిద్దరినీ వారం రోజుల కస్టడీకి అప్పగించాలని పోలీసులు న్యాయస్థానాన్ని కోరారు. ఆ పిటిషన్ను ఈరోజు విచారించిన ధర్మాసనం, తీర్పును రేపటికి రిజర్వు చేసింది.

## గవర్నర్ నివాసంలో చోరీ కలకలం..

**టెక్కీ పనేనని తేల్చిన పోలీసులు**

**తెలంగాణ రాజ్‌భవన్‌లో చోరీ ఘటన**

**ఈ నెల 13న జరిగినట్లు గుర్తించిన అధికారులు**

**పంజాగుట్ట పోలీసులకు రాజ్‌భవన్ సిబ్బంది ఫిర్యాదు**

**కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజినీర్ శ్రీనివాస్ అరెస్ట్**




తెలంగాణ రాష్ట్ర అత్యున్నత అధికార కేంద్రాల్లో ఒకటైన రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కలకలం రేపుతోంది. పంజాగుట్ట పరిధిలోని రాజ్‌భవన్ ప్రాంగణంలో ఉన్న సుధర్మ భవన్‌లో నాలుగు కీలకమైన కంప్యూటర్ హార్డ్ డిస్కులు అపహరణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఈ నెల 13న ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. రాజ్‌భవన్‌లోని సుధర్మ భవన్‌లో కొన్ని కంప్యూటర్ల నుంచి నాలుగు హార్డ్ డిస్కులు కనిపించకుండా పోయిన విషయాన్ని అధికారులు ఆలస్యంగా గుర్తించారు. దీనిపై వారు వెంటనే పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజ్‌భవన్ వంటి అత్యంత భద్రత ఉండే ప్రదేశంలో ఈ తరహా ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదు అందుకున్న పంజాగుట్ట పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో భాగంగా ఈ చోరీకి పాల్పడింది రాజ్‌భవన్‌లోనే కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ అని పోలీసులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు తెలిసింది. అనంతరం శ్రీనివాస్‌ను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ హార్డ్ డిస్కులలో ఏ విధమైన సమాచారం ఉందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. చోరీకి గల కారణాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## రాజమండ్రి - కాకినాడ కెనాల్ రోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం ఓకే

**పట్టువదలని విక్రమార్కుడిగా రోడ్డుల అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లమిల్లి కృషి**



గత కొన్నేళ్లుగా రాజమండ్రి కాకినాడ కెనాల్ రోడ్డు పై ప్రయాణించాలంటే ప్రయాణికులు గుప్పిట్లో ప్రాణం పెట్టుకుని ప్రయాణించాల్సి దయనీయ పరిస్థితి నెలకొంది. ఎందరో ప్రయాణికులు కెనాల్ రోడ్డు లో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి అనేక మంది మహిళలతో సహా గాయాలపాలైన సంద ర్భాలు కోకొల్లలు. లెక్కల్లో ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. ఇంత ప్రమాదకర పరిస్థితిల్లో కూడా నామ మాత్రంగా గోతులు మూయడం తప్ప ఏనాడూ ఈ రోడ్డు పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తి నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయడంతో పాటు రోజూ వేలాది వాహనాలు తిరిగే కెనాల్ రోడ్డు పై ప్రత్యేక దృష్టి పెట్టి సాధించడం పని తీరుకు అద్దం పడుతుందని పలువురు కొనియాడుతున్నారు. ఇంతకీ వివరాల్లోకి వెళితే అసెంబ్లీ సమావేశాలు మూడవ సెషన్ లో కాకినాడ నుంచి రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డుపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రస్తావించడంతో ఆ రోడ్డుకు కదలిక వచ్చింది. పిపిపి మోడ్ లో కెనాల్ రోడ్డు అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఏపీ ప్రభుత్వం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లిఖిత పూర్వకంగా తెలియజేసింది. ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల పైన కెనాల్ రోడ్డు అభివృద్ధికి పట్టు పట్టడం జరిగింది. ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి తో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంత్రుల దృష్టి కి సైతం కెనాల్ రోడ్డు దుస్థితిని తీసుకుని వెళ్లడం జరిగింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కెనాల్ రోడ్డుపై ప్రభుత్వాన్ని వివరణ కోరారు. ఏపీ ఆర్డీసీ ద్వారా కెనాల్ రోడ్డు అభివృద్ధి చేసే ప్రతిపాదన ఉందా అని ఎమ్మెల్యే నల్లమిల్లి కోరడం జరిగింది. దీనికి జవాబుగా ఇటీవల అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎమ్మెల్యే నల్లమిల్లికి లిఖితపూర్వక సమాధానం ఇవ్వడం జరిగింది. పిపిపి మోడ్ లో కెనాల్ రోడ్డు అభివృద్ధి పరిచే నిమిత్తం సాంకేతిక, ఆర్థిక సాధ్యత స్టడీ నిమిత్తం, ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపకల్పనకు పిపిపి మోడ్లో నిర్మించడానికి సలహాలకు కన్సల్టెంట్ ని నియామకానికి శాంక్షన్ ఇవ్వడం జరిగిందని నాలుగు నెలల్లో కన్సల్టెంట్ నివేదిక వస్తుందని దాని ఆధారంగా పిపిపి మోడ్ పై నిర్ణయం ఉంటుందని జవాబు చెప్పడం జరిగింది. దీంతో అనపర్తి నియోజకవర్గ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంత నియోజకవర్గాల ప్రజలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# న్యూజిలాండ్ లో రూ.10 కోట్ల మేర టోకరా వేసిన భారత దంపతులకు శిక్ష

**న్యూజిలాండ్ శిశు సంక్షేమ సంస్థకు భారత దంపతుల కుచ్చు టోపీ**

**భార్య నేహా శర్మకు మూడేళ్ల జైలు, భర్త అమన్‌దీప్‌కూ శిక్ష**

**నకిలీ పత్రాలతో ఉద్యోగం, భర్త కంపెనీకి అక్రమంగా పనులు**

**అధికారులు పసిగట్టడంతో చెన్నైకి పలాయనం, అయినా దొరికిపోయిన వైనం**

న్యూజిలాండ్‌లో భారత సంతతికి చెందిన నేహా శర్మ, అమన్‌దీప్ శర్మ అనే దంపతులు అక్కడి ప్రభుత్వ శిశు సంక్షేమ సంస్థ 'ఒరంగ తమరికీ'కి భారీగా కుచ్చుటోపీ పెట్టారు. సుమారు 2 మిలియన్ న్యూజిలాండ్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.10 కోట్లకు పైగా) మోసం చేసినట్లు వీరిపై ఆరోపణలు రుజువయ్యాయి. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన నేహా శర్మకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. మోసం ద్వారా ఆర్థిక లబ్ధి పొందడం, మనీలాండరింగ్, నకిలీ పత్రాల వినియోగం వంటి పలు అభియోగాలను ఆమె అంగీకరించారు. ఆమె భర్త అమన్‌దీప్ శర్మ కూడా మోసం, మనీలాండరింగ్ ఆరోపణలను అంగీకరించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే, నేహా శర్మ 'ఒరంగ తమరికీ' సంస్థలో ప్రాపర్టీ అండ్ ఫెసిలిటీస్ మేనేజర్‌గా పనిచేసేవారు. ఆమె భర్త అమన్‌దీప్ 'డివైన్ కనెక్షన్' పేరుతో ఓ నిర్మాణ సంస్థను నడిపేవారు. నేహా శర్మ నకిలీ ఉద్యోగ ధృవపత్రాలను సమర్పించి 2021లో ఈ సంస్థలో చేరారు. తన అధికారిక హోదాను అడ్డుపెట్టుకుని, భర్త కంపెనీకి అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టారు. 2021 జూలై నుంచి 2022 అక్టోబరు మధ్య కాలంలో, సుమారు 200కు పైగా నిర్వహణ పనులను, 326 పెంచిన ధరలతో కూడిన ఇన్వాయిస్‌లను భర్త కంపెనీకి మళ్లించారు. తామిద్దరూ భార్యాభర్తలమన్న విషయాన్ని సంస్థ యాజమాన్యం దృష్టికి తీసుకురాకుండా ప్రయోజనాల వైరుధ్యం నిబంధనలను ఉల్లంఘించారు. 2022 అక్టోబరులో ఒకే




కాంట్రాక్టర్‌కు పదేపదే పనులు అప్పగించడంపై అనుమానం రావడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. విచారణకు హాజరు కావాల్సి ఉండగా, దంపతులిద్దరూ వ్యాపార తరగతి విమానంలో చెన్నైకి పారిపోయారు. అయితే, కొద్దికాలంలోనే వారిని పట్టుకుని న్యూజిలాండ్‌కు రప్పించారు. వారి వద్ద మూడు ఆస్తులు, మూడు కార్లు, బ్యాంకు ఖాతాల్లో భారీగా నగదు ఉన్నట్లు గుర్తించారు. భవిష్యత్తులో ఇలాంటి మోసాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని 'ఒరంగ తమరికీ' సంస్థ ప్రకటించింది.

# హనుమాన్ జయంతికి కొండగట్టు ముస్తాబు.!!

**- నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు**

**- సుమారు 3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా - అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసిన ఆఫీసర్లు**

**- కొండగట్టు : జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న పెద్ద జయంతి వేడుకలకు ఆలయం ముస్తాబైంది.**

నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ వేడుకలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు మూడు లక్షల మంది హనుమాన్ దీక్షాదారులు, భక్తులు రానున్నారని ఆఫీసర్లు అంచనా వేశారు. ఇందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

### యాగశాల శుద్ధితో ఉత్సవాలు ప్రారంభం

హనుమంతుడు జన్మించిన పూర్వాభాద్ర నక్షత్రం ప్రకారం ప్రతి సంవత్సరం కొండగట్టులో జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. మంగళవారం ఉదయం యాగశాల శుద్ధి చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. భద్రాచలం శ్రీరాముడి ఆలయం నుంచి కొండగట్టుకు పట్టువస్త్రాలు తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజున అఖండ దీపారాధన, రక్షాబంధనము, రుత్విక్‌వరణం, దేవతాహ్వానం, అగ్ని ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రెండో రోజైన బుధవారం హోమం, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణం, ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చన, మహా నివేదన, మంత్రపుష్పం నిర్వహించనున్నారు. చివరి రోజైన గురువారం తిరుమంజనం, ద్రవిడ ప్రబంధ పారాయణం, శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్ర నాగవల్లి అర్చన, తులసి అర్చన హోమం నిర్వహిస్తారు. ఈ రోజుతో ఉత్సవాలు ముగియనున్నాయి.

### రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు

మూడు రోజుల పాటు జరిగే జయంతి హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు సుమారుగా మూడు లక్షల మంది భక్తులు హాజరుకానున్నట్లు ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు వేయడంతో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ సమీపంలోని వై జంక్షన్ నుంచి తొలిసారిగా సీలింగ్ టెంట్లు వేశారు. గుట్టపైన కోనేరులోకి, ఇతర అవసరాలకు 50 లక్షల లీటర్ల నీటిని అందుబాటులో ఉంచేలా మిషన్ భగీరథ ఆఫీసర్లు చర్యలు చేపట్టారు. కొండగట్టుపైకి వచ్చే భక్తుల కోసం మూడు రోజుల పాటు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా 30 చలివేంద్రాలు, అత్యవసర చికిత్స అందించేందుకు 24 గంటలు నడిచేలా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.




పంచాయతీ, రెవెన్యూ, హెల్త్, మిషన్‌భగీరథ, ఆర్టీసీ, ఫైర్, పోలీస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ల ఆఫీసర్లు మూడు రోజుల పాటు గుట్టపైనే అందుబాటులో ఉండేలా కార్యాచరణ రూపొందించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 900 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించడంతో పాటు 110 సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు.

### ఆర్జిత సేవలు రద్దు

కొండగట్టు ఆలయంలో ప్రతిరోజు నిర్వహించే ఆర్జిత, వాహన పూజలను హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా రద్దు చేస్తున్నట్లు ఆఫీసర్లు తెలిపారు. మంగళవారం నుంచి గురువారం వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవన్నారు. మూడు రోజుల పాటు 24 గంటలూ ఆలయాన్ని తెరిచే ఉంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామని చెప్పారు.

### సిద్ధంగా 4.5 లక్షల లడ్డూలు

హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని అంచనా వేసిన ఆఫీసర్లు అందుకు తగ్గట్లుగా ప్రసాదాలు తయారు చేస్తున్నారు. కొండగట్టుకు వచ్చే భక్తులకు అందించేందుకు ఇప్పటికే 4.5 లక్షల లడ్డూలను సిద్ధం చేశారు. ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా సీతారాముల చరిత్ర, ఆంజనేయుడి చరిత్ర, సుందరకాండ వంటి అంశాలను నాటక రూపంలో ప్రదర్శించనున్నారు.

# నాపై వచ్చిన అభియోగాలు అసంబద్ధమైనవి

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తనపై వచ్చిన అభియోగాలను తిప్పి కొట్టారు. రాజకీయ పరమైన కుట్రలో భాగంగానే తనను లక్ష్యంగా చేసుకొని బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నాపై వస్తున్న ఆరోపణలు అసత్యం, అసంబద్ధమైనవిగా తేలతాయన్నారు. చట్టం అందరికీ సమానమేనని, లీగల్ టీం పర్యవేక్షణలో న్యాయపరంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం తాను చేస్తున్న కృషి చేస్తూ తాను కూడా ఎదుగుతున్నాననికొంతమంది నాయకులు అసూయతో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పార్టీలో నా ఎదుగుదల, ప్రజల ఆదరణ కొంతమందికి ఇష్టం లేకపోవడం వల్లే ఈ అపవాదులు సృష్టిస్తున్నానన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ పరువునే చెడగొట్టే ప్రయత్నం, అని ఆయన విమర్శించారు. అన్ని విషయాలు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన పెద్దలు గమనిస్తున్నారని గుర్తించుకోవాలన్నారు. నాకు ప్రజలే నా బలం తాను పెట్టిన కేసులకు రాజీమార్గం చూపించి, అదే సమయంలో తనపై అప్రతిష్ట కలిగించేలా కేసులు పెట్టించడాన్ని ప్రజలు, పార్టీ నాయకులు గమనిస్తున్నారని తెలిపారు. నన్ను పార్టీకి దూరం చేయాలనే కుట్రలు సాగవన్నారు. కూకట్‌పల్లిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని చెప్పారు. 1999 నుంచే కాంగ్రెస్ పార్టీతో ఉంటూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నానన్నారు. ఇటీవలి కాలంలో పార్టీలో చోట మోటా నాయకులు కొత్తబిచ్చగాళ్ళు మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నేను 1999లో 19 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చాను. అప్పటి నుండి ఇప్పటి వరకు అనేక ఒడిదొడుకులు చూశాను. ప్రస్తుతం కొంతమంది పక్క రాష్ట్రాల నుండి వచ్చిన కొత్త బిచ్చగాళ్లు మాదిరిగా ఇక్కడ రాజకీయాలు చేస్తూ కనబడుతున్నారని విమర్శించారు. వారి తీరు ఇప్పటికైనా మార్చుకోవాలని హితవు పలికారు. న్యాయపరమైన అంశం లీగల్ టీం వివరించనుంది. ఈ విషయం ఇప్పటికే కోర్టు పరిధిలో ఉందన్నారు. అందుకే దీనిపై అంతకన్నా ఎక్కువగా మాట్లాడడం అవసరం లేదన్నారు. మరో రెండు మూడు రోజుల్లో మా లీగల్ టీం పూర్తి వివరాలను మీడియాకు తెలియజేస్తుందని వివరించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం 21-5-2025



# ఏపీ తెలంగాణను వణికించేందుకు భారీ కుట్ర

**హైదరాబాద్:మే 20**

హైదరాబాద్ లో భారీ పేలులకు ఐసిస్ కుట్ర చేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి, ఎన్ఐఏ తెలంగాణ ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఈ కుట్రను భగ్నం చేసినట్లు తెలిసింది, ఏపీలోని విజయనగరంలో తీగ లాగితే హైదరాబాదులో డొంక కదులుతుందని సమాచారం. దేశవ్యాప్తంగా శాంతి భద్రతలకు పతనం కలిగించేందుకు కుట్రలు నడుస్తున్న దృశ్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,ను వనికించేం దుకు భారీ కుట్ర జరుగు తుందని తెలుస్తుంది, వీటితోపాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పేలుళ్ల కోసం వ్యూహాత్మకంగా సిద్ధమవుతున్న గ్రూపును భద్రతా సంస్థలు అదుపు లోకి తీసుకుంటున్నాయి ఇందులో ఆరుగురు సభ్య లతో కూడిన తీవ్రవాద సంస్థ అల్-హింద్ ఇత్తేహ దుల్ ముసల్మాన్, కీలక పాత్ర పోషిస్తోంది. విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ జీవితం ఒక సాధారణ యువకుడి ప్రయాణంలా మొదలైంది. 2017లో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, ఎస్ఐ, గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమవుతూ హైదరాబాదు లో శిక్షణ తీసుకున్నాడు. కానీ ఎస్ఐ సెలక్షన్‌లో విఫ లం కావడం, గ్రూప్-1లో స్థిరపడలేకపోవడం అతని మనస్తత్వాన్ని మార్చేసి నట్లు అనిపిస్తోంది. ఆ మధ్యకాలంలో 108 అంబులెన్స్ సర్వీసులో టెలికాలర్‌గా పని చేస్తూ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది %-% అదే అతని జీవితాన్ని ఎడారిలోకి నెట్టిన మొదటి అడుగు అయ్యింది.సమీర్ ద్వారా వరంగల్‌కు చెందిన పరహాన్ మొయిన్, యూపీకి చెందిన బాదర్ వంటి మిగతా తీవ్రవాదు లతో పరిచయమయ్యాడు. సమాజంలో ముస్లింలపై జరుగుతున్న అన్యాయాల పేరుతో చర్చలు, ఆగ్రహం, చివరికి తీవ్రవాద మార్గం వైపు మలుపు తీసుకున్న ఈ గ్రూపు%ౌ% ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో గోప్యంగా సమావేశాలు నిర్వహిం చాయి. ఒమన్‌లోని హైదరాబాదు వాసి ఇమ్రాన్ అక్రమ్ మార్గదర్శకత్వంలో పేలుడు పదార్థాల కొనుగోలు్ాటిని ఉపయోగించి %×జుణ% బాంబులు తయారు చేయడం మొదలైంది. ఈ బాంబులను జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పేల్చాలని, ముందు "డమ్మీ బ్లాస్ట్ నిర్వహించాలని కూడా ప్రణాళిక రూపొందించారు. ఈ కుట్రకు సాంకేతిక ప్లాట్‌ఫార్ములు కూడా నిలయాలుగా మారాయి. సిగ్నల్ వంటి షాడో కమ్యూ నికేషన్ యాప్‌లలో తరచూ మాట్లాడుతూ, అబూ ము సబ్ అనే విదేశీ మూడ్‌గాడ్ సూచనలతో ముందుకెళ్లా రు.జిహాదీ చర్యల్లో భాగం గా అవసరమైతే ప్రాణత్యా గం చేయాలన్న నిబద్ధతకు సిరాజ్, సమీర్ అంగీకరించారు. ఈ ఘోర కుట్ర వ్యూహం గట్టిగానే మెలిగింది కానీ, కేంద్ర బలగాల , రాష్ట్ర పోలీసుల నిఘాకు చివరికి లొంగిపోయింది. వీరి పక్కా కమ్యూనికేషన్, విదేశీ నిధుల ప్రవాహం, ఐ ఈ డి తయారీ సామర్థ్యం అన్నీ కలిపి ఒక దేశవిద్రోహ కుట్రగా వెలుగులోకి వచ్చింది.



# పాకిస్థాన్ ఆలయంలో ఘంటసాల పాట..

**- యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా వీడియోతో వెలుగులోకి!**

**- ఓ వ్యక్తి భక్తితో ఆలపిస్తున్న దృశ్యం - తెలుగు రాష్ట్రాల్లో వైరల్‌గా మారిన వీడియో**

**- గూఢచర్యం ఆరోపణలపై యూట్యూబర్ అరెస్ట్**

పొరుగు దేశం పాకిస్థాన్‌లోని ఓ ప్రాచీన ఆలయంలో గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన అచ్చ తెలుగు పాట వినిపించడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. గూఢచర్యం ఆరోపణలతో ఇటీవల అరెస్టయిన భారతీయ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గతంలో చిత్రీకరించిన ఓ వీడియో ద్వారా ఈ ఆసక్తికర దృశ్యం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. తెలుగువారిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సుమారు రెండు నెలల క్రితం పాకిస్థాన్‌లోని ప్రసిద్ధ కటాస్‌రాజ్ ఆలయ సముదాయాన్ని సందర్శించింది. ఆ పర్యటనలో భాగంగా ఆలయ విశిష్టతను వివరిస్తూ ఆమె ఓ వీడియోను చిత్రీకరించి తన యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేసింది. ఆ వీడియోలో 6 నిమిషాల 50 సెకన్ల వద్ద జ్యోతి మల్హోత్రా కటాస్‌రాజ్ ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి ఆలయం వైపు వెళుతుండగా ఓ అద్భుతం చోటుచేసుకుంది.ఆలయం లోపలి నుంచి ఎవరో ఒక వ్యక్తి అత్యంత మధురంగా, భక్తిశ్రద్ధలతో ఓ తెలుగు సినిమా పాటను పాడుతుండటం స్పష్టంగా వినిపించింది. మన ఘంటసాల మాస్టారు పాడిన 'భూకైలాస్' చిత్రంలోని 'రాముని అవతారం రవికుల సోముని అవతారం' అనే సుప్రసిద్ధ గీతం. ఆలయంలో కూర్చుని ఓ పెద్దాయన ఈ పాటను ఆర్తితో ఆలపిస్తున్న దృశ్యం కూడా వీడియోలో కనిపించింది. పరాయి దేశంలో, అందులోనూ పాకిస్థాన్‌లో మన తెలుగు పాట, అదీ ఘంటసాల గళమాధుర్యాన్ని గుర్తుకుతెచ్చేలా ఓ వ్యక్తి పాడుతుండటం తెలుగువారందరినీ ఆకట్టుకుంటోంది




**వైరల్ అవుతున్న వీడియో**

జ్యోతి మల్హోత్రా ఇటీవల గూఢచర్యం ఆరోపణలపై అరెస్ట్ కావడంతో ఆమె యూట్యూబ్ ఛానల్‌లోని వీడియోలపై చాలామంది దృష్టి సారించారు. ఈ క్రమంలోనే కటాస్‌రాజ్ ఆలయ వీడియోలోని ఈ అరుదైన ఘట్టం బయటకు వచ్చి, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వైరల్ అవుతోంది. దేశాలు వేరైనా, భాషలు వేరైనా సంగీతానికి, ముఖ్యంగా మన ఘంటసాల పాటలకు సరిహద్దులు లేవని ఈ సంఘటన నిరూపిస్తోందని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. వేరే దేశంలో తెలుగు పాట వినడమే గొప్ప అనుభూతి అయితే, పాకిస్థాన్‌లో ఘంటసాల పాట వినడం నిజంగా ఓ అద్భుతమని పలువురు పేర్కొంటున్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి

**ఎపెద్ద హనుమాన్ జయంతి కి 800 మంది సిబ్బందితో పటిష్ట భద్రత.**

**ఎసీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ.**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**జగిత్యాల బ్యూరో, మే 20**

తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాలోని మాల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా,ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. బందోబస్తుని 4 సెక్టార్స్ గా విభజించి 3 షిఫ్టుల పద్ధతిన విధులు కేటాయించడం జరిగిందిని అన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం,మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.



**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే హనుమాన్ భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలి హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగింది. రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఆత్మీయ మిత్రుడు మాజీ జర్నలిస్ట్ అక్రమ్ కు జన్మదిన శుభాకాంక్షలు



ఆత్మీయ మిత్రుడు స్నేహశీలి మాజీ జర్నలిస్ట్ అక్రమ్ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. హైదరాబాద్ మారేడు మిల్లీలో అక్రమ్ జన్మదినము సందర్భంగా పలువురు మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ హ్యాపీ బర్త్ డే..

## నేడు దత్తుడు శ్రీను జన్మదిన వేడుకలో పాల్గొనున్న ఎమ్మెల్యే

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**



తాను తొలి రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పటి నుండి గెలిచినా,ఓడినా తెలుగు దేశం పార్టీలోనే కొనసాగుతూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) జన్మ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.నేడు(బుధవారం) ఉదయం 9 గంటలకు అనపర్తి రజక కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో నిర్వహించే దత్తుడు శ్రీను జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొనున్నారు.

## నేడు స్వదేశానికి వలస కార్మికుని మృతదేహం

**పోలాండ్ తెలుగు అసోసియేషన్ చొరవతో ఇల్లు చేరనున్న మనోజ్ మృతదేహం**

**మల్యాల (మే 20)**



ఈనెల 12వ తేదీన పోలాండ్ దేశంలో నడుచుకుంటూ రోడ్డు పక్కగా వెళుతున్నటువంటి మల్యాల మండల కేంద్రానికి చెందిన పొన్నం మనోజ్ గౌడ్ అనే 29 సంవత్సరాల యువకుడిని అతి వేగంగా వెళుతున్న కారు ఢీకొనడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మరణించాడు. అయితే పోలాండ్ దేశంలోని ఫిక్కి గ్రామంలోని ఓ కంపెనీలో విధులు నిర్వర్తిస్తూ ఉదయం ఐదున్నర గంటల సమయంలో డ్యూటీ కి వెళ్తున్న సమయంలో కారు ఢీకొనడంతో మనోజ్ మృతి చెందినట్లు పోలాండ్ లో ఉన్న తెలుగు వారు తెలిపారు. అయితే మనోజ్ మృతదేహం స్వగ్రామం మల్యాలకు రావడానికి ఆలస్యం జరిగే అవకాశం ఉండడంతో పోలాండ్ దేశంలో ఉన్న తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చంద్రబాను అక్కల మరియు కార్యదర్శి శైలేంద్ర గంగుల లు పోలాడులోని భారత రాయబార కార్యాలయం మరియు స్థానిక పోలీస్ విభాగం దాంతోపాటు ఆసుపత్రి విమాన సంస్థలను సమన్వయం చేస్తూ మృతదేహాన్ని తక్షణమే భారత్ కు పంపించేందుకు కృషి చేశారు. ఈ మేరకు మంగళవారం మనోజ్ మృతదేహాన్ని పోలాండు పోలీసులు తెలుగు అసోసియేషన్ సభ్యులకు అప్పగించడంతో వారు భారతదేశానికి పంపించినట్లు మనోజ్ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే మనోజ్ మృతదేహం బుధవారం హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు ఉదయం 6 గంటలకు చేరుకోనున్నట్లు పోలాండ్ తెలుగు అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. తమ కుమారుని పార్థివ దేహాన్ని స్వగృహానికి పంపించేందుకు కృషిచేసిన పోలాండ్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు చంద్రబాను అక్కల కార్యదర్శి శైలేందర్ గంగుల కు మనోజ్ గౌడ్ కుటుంబ సభ్యులు మల్యాల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేత...**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల మే 20**



నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల చుట్టుప్రక్కల ప్రమాదాలలో జరిగినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు అలాగే నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

**దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి**

**మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి**

**న్యూఢిల్లీ :** ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ దమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్దీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

## తిరుమలలో విఐపిలకే ప్రాధాన్యం

**సామాన్యులకు దక్కని దర్శనభాగ్యం**

**తిరుమల :** తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. కంపార్ట్‌మెంట్లో నిండి బయటకు క్యూలు కడుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది. విఐపిలు పదేపదే రావడంతో వారికోసం దర్శనాలను నిలిపివేస్తున్నారు. వారి రాకను నియంత్రిస్తామన్న హామీ నెరవేరడం లేదు.తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రిబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రశాంతతకు మారుపేరు తిరుమల.. అయితే పెత్తనం చెలాయించాలను కోవడం సరికాదు. ఇకపోతే ఇటీవల ఇక్కడ అన్యమత ప్రచారాలు, మద్యం, మాంసం తదితర విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

**న్యూఢిల్లీ :** సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్ధివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !



**న్యూఢిల్లీ :** అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శత్రువులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం

### శ్రామికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**న్యూఢిల్లీ :** సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయి ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి.

## అప్పులతో ఎంతకాలమీ పాలన !

**న్యూఢిల్లీ :** ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబిరించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్ల అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది.

# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు ?



**న్యూఢిల్లీ :** దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్దికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్దం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతక్యతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

**న్యూఢిల్లీ :** 2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్‌ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ-రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు- అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్‌ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్‌ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్‌ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్‌ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ-రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది.



## బ్యాక్‌లెస్ ఫొటోలతో 'శ్రీలీల'

శ్రీలీల ఈపేరు తెలుగు నాట తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి వచ్చిన కొద్ది సమయంలోనే తిరుగులేని గుర్తింపు దక్కించుకుని దక్షిణాదిన ఆప్రతిహాతంగా దూసుకు పోతోంది. ఇప్పటికే చేతిలో అర డజన్‌కు పైగా సినిమాలతో కెరీర్‌లో హై రేంజ్‌లో దూసుకెళుతుంది. తాజాగా బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టిన ఈ ముద్దుగమ్మ అక్కడ రెండు చిత్రాలు సైతం చేస్తుంది. అయితే సినిమాల పరంగా ఎంత బిజీగా ఉన్నా పర్సనల్ లైఫ్ మాత్రం మిస్సవకుండా చూసుకుంటోంది. ఇప్పటికే డాక్టర్ పూర్తి చేసిన శ్రీలీల సమయం దొరికితే ప్రైవేటు ఫొటో షూట్లు సైతం చేస్తూ తన అభిమానులను అలరిస్తోంది. ఫ్రీ టైంలో తను దత్త తీసుకున్న పిల్లలతో కాలక్షేపం చేస్తూ వారి ఆలనా పాలనా చూసుకుంటుంది. తాజాగా చీరకట్టులో బ్యాక్‌లెస్‌గా పోజులిస్తూ కుర్రకారును గిలిగింతలు పెట్టింది. ఇప్పుడీ ఫొటోలు సోషల్ మీడియాలో హల్ చేస్తున్నాయి. వాటిని చూసిన వారంతా అమ్మడిలో ఈ టాలెంట్ కూడా ఉందా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మీరూ ఓ లుక్కేయండి మరి.

### సినిమాకు రూ.18కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసిన

## లేడి సూపర్‌స్టార్..!



నయనతార గురించి పెద్దగా పరిచయం అవసరం లేదు. తనదైన సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే దక్షిణాదిలో లేడి సూపర్‌స్టార్‌గా పేరును సాధించింది. రెండు దశాబ్దాలుగా సినిమాలు చేస్తూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. తెలుగు, తమిళంతో పాటు బాలీవుడ్‌లోనూ హవా కొనసాగిస్తుంది. తాజాగా వార్తల్లో నిలిచింది. మెగాస్టార్ సినిమాలో జతకట్టనున్నది. ఈ ప్రతిష్ఠాత్మక మూవీకి రూ.18కోట్లు డిమాండ్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్‌లో వార్త తెగ చెక్కర్లు కొడుతున్నది. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ 'టెస్ట్'లో నయన్ కనిపించింది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని ఇద్దరు కవలలతో సరదాగా గడుపుతూ.. మరో వైపు వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నది. తొలిసారిగా బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్‌తో 'జవాన్' మూవీలో నటించగా.. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీకి రూ.12కోట్ల పారితోషకం అందుకున్నట్లు టాక్. అయితే, ఈ మూవీతో తన మార్కెట్‌ని దృష్టిలో పెంచుకొని రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసినట్లు టాక్. మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ భారీ బడ్జెట్ చిత్రం తెరకెక్కనున్నది. ఈ మూవీలో హీరోయిన్‌గా నయన్‌ను తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించారు. ఈ క్రమంలో లేడి సూపర్‌స్టార్‌ను సంప్రదించగా.. మూవీకి రూ.18కోట్లు డిమాండ్ చేసినట్లు టాక్. ప్రస్తుతం నిర్మాతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.నయన్ డిమాండ్‌కు నిర్మాతలు తలొగ్గితే.. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషకం అందుకున్న నటిగా నయన్ నిలువనున్నది. చిరంజీవి సరసన ఇప్పటికే నయన్ సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ సినిమాల్లో నటించిన విషయం తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్‌లో మూడో చిత్రం వస్తుందా? లేదా? అనేది త్వరలోనే తేలనున్నది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం నయన్ ఏడు సినిమాల్లో నటిస్తున్నది. టాక్సిక్, మన్నగట్టి సిన్స్ 1960, డియర్ స్టూడెంట్, ఎంఎంఎంఎన్, అమ్మోరు తల్లి-2, హాయ్, రక్కాయి మూవీల్లో నటిస్తున్నది.

## ఆ కళ్లేంట్రా బాబు.. చూపుతోనే చంపేలా ఉంది!



గత సంవత్సరం రవితేజ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తెలుగు ఆడియెన్స్‌కు బాగా చేరువైంది మరాఠి బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే ఆ సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా తలుపుతట్టి ముద్దుగుమ్మకు క్షణం తీరిక లేకుండా కెరీర్ బిజీగా మారింది. ఇప్పటి వరకు చేసింది ఒక్క సినిమానే అయినా కుర్రకారు కలలరాణిగా అవతరించింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో చేసిన కింగ్డమ్ చిత్రం విడుదలకు రెడీ అవగా, రామ్, దుల్కర్ సల్మాన్ కాంత సినిమాలతో బిజీగా ఉంది. మరో రెండు చిత్రాలు లైన్‌లో ఉన్నాయి కూడా. అయితే మంగళవారం మే6న భాగ్య శ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయా చిత్రాల మేకర్స్ భాగ్యశ్రీ ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలు చూసిన వారంతా అందానికే వన్నె తెచ్చేలా.. అందానికే అసూయ వచ్చేలా భాగ్యశ్రీ భోర్సే ఉందంటూ కామెంట్లు చేస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## రస 'రమ్యం'.. నవ పారిజాతం నయనానందకరం

ప్రస్తుతం సోషల్ మీడియా యూజర్స్‌కు ఎక్కువగా పరిచయం చేయాల్సిన అవసరం లేని నటి రమ్య పసుపులేటి గత ఐదారేండ్లుగా షార్ట్‌ఫిలింస్, చిన్న సినిమాలు చేస్తూ వచ్చిన అశించినంత గుర్తింపునకు నోచుకోలేక పోయింది. గతేడాది వచ్చిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాతో తన బబ్లీ లుక్స్, గ్లామర్‌తో ఒక్కసారిగా హాట్ టాపిక్ అయింది. ఆ తర్వాత ఇప్పటివరకు చెప్పుకోతగ్గ ఏ పెద్ద సినిమాల్లో నటించకున్నా, రావాల్సినంత బ్రేక్ రాకున్నా ఎప్పుడూ వార్తల్లో ఉంటూనే వస్తోంది. సోషల్ మీడియాలో యమా యాక్టివ్‌గా ఉండే రమ్యకు ఫాలోవర్స్ సంఖ్య గట్టిగానే ఉంది. అందుకు తగ్గట్టుగా నిత్యం తన వెకేషన్ ఫొటోలు షేర్ చేస్తూ కుర్రకారును ముఖ్యంగా ఫాలోవర్స్‌ను మస్త్ గ్లామర్ ట్రీట్ ఇస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి వెకేషన్‌కు వెళ్లిన ఈ అచ్చ తెలుగు అందం రమ్య పసుపులేటి అక్కడ వివిధ భంగిమల్లో ఫొటోలు దిగుతూ నెట్టింట రచ్చ లేపుతోంది. గతంలో విజిట్ చేసిన బీచ్‌లలో మళ్లీ తిరుగుతూ అప్పటిలానే బికినీ వేర్‌లో సందడి చేసింది. ఇప్పుడు ఈ చిత్రమాలికలు నెట్టింట కుర్రకారును ఆగమాగం చేస్తున్నాయి. మీరు ఇప్పటి వరకు చూడకుంటే ఇప్పుడే చూసేయండి మరి. ఇదిలాఉంటే ఇప్పుడిప్పుడే అవకాశాల కోసం కష్టపడుతున్న ఈ తేలేత సోయగం రమ్య పసుపులేటి ఇటీవలే మెగాస్టార్ చిరంజీవి హీరోగా వస్తున్న విశ్వంభర సినిమాలో చెల్లి పాత్రకు సెలక్ట్ అయి అందరినీ అశ్చర్య పరిచింది.



Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656